News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :327 | ఖమ్మం | శనివారం,జనవరి 6, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఆగి ఉన్న ఆటోను ఢీకొన్న డీసీఎం... ఐదుగురి దుర్మరణం

మరో ముగ్గురికి తీవ్రగాయాలు.. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ వద్ద ఘోరం

పోలీసుల నిర్లక్ష్యం వల్లేనంటూ స్థానికుల ఆగ్రహం

జడ్చర్ల రూరల్ సీఐ, బాలానగర్, రాజాపూర్ ఎస్సైలపై దాడికి యత్నం

మరో ఘటనలో బైక్‌ను ఢీకొన్న టిప్పర్ తండ్రి, కొడుకు దుర్మరణం

హైదరాబాద్ శివారు కుంట్లూరు వద్ద ప్రమాదం

వివరాలు 2లో..



## వేర్వేరుగా ఉప ఎన్నిక

ఎమ్మెల్యే కోటా 2 ఎమ్మెల్సీ సీట్లూ కాంగ్రెస్‌కే!




- ప్రతి సీటుకు 119 ఎమ్మెల్యేలూ ఓటర్లే.. ఎన్నికల సంఘం నిర్ణయం
- బూత్‌లు, బ్యాలెట్ వేరేనంటూ అసెంబ్లీ సంయుక్త కార్యదర్శికి లేఖ
- పదవీ కాలం ఒకటే ఉన్నా వేర్వేరుగా ఎన్నిక నిర్వహణకు ఆదేశం
- రాష్ట్రంలో తొలిసారిగా ఈ తరహాలో ఎన్నికలు
- వివరణ కోరుతూ ఈసీకి అసెంబ్లీ కార్యాలయం లేఖ
- నిరుడు ఇదే రీతిన జరిగిన ఎన్నికలో యూపీలో 2 సీట్లు గెలిచిన బీజేపీ

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్రంలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. వీటికి జనవరి 29వ తేదీన ఎన్నికలు జరపాలంటూ కేంద్ర ఎన్నికల కమిషన్ తాజాగా షెడ్యూలు విడుదల చేసింది. ఇది పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలనూ కాంగ్రెస్ గెలుచుకోవడానికి, తమకు రావాల్సిందని భావిస్తున్న ఒక ఎమ్మెల్సీ సీటును బీఆర్ఎస్ కోల్పోవడానికీ కారణమవుతోంది. తెలంగాణలోని రెండు సీట్లకు విడివిడిగానే ఎన్నిక నిర్వహించాలని తాజా షెడ్యూల్లో



## సంక్షేమ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

నిరసన కార్యక్రమాలకు కె టి అర్ పిలుపు

- గృహలక్ష్మి, దళితబంధు, గొర్రెల పంపిణీ పథకాలను రద్దు చేసే కుట్ర చేస్తోందని విమర్శ
- ప్రజలకు లబ్ది కలిగించే సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేయడం పట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు
- ఈ పథకాలు రద్దు చేయడమంటే బలహీనవర్గాలకు ద్రోహం చేయడమేనని వ్యాఖ్య

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ :బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన గృహలక్ష్మి, దళితబంధు, గొర్రెల పంపిణీ వంటి ప్రజలకు లబ్ది చేకూర్చే పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసే కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శుక్రవారం నాడు బీఆర్ఎస్ ప్రస్తుత ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ఇంఛార్జ్‌లు, ముఖ్య నేతలతో కేటీఆర్, హరీశ్ రావులు

# నిధులు విడుదల చేయండి

- గత ప్రభుత్వం పునరావాస కేంద్రంగా మార్చింది
- రాజకీయ నియామకాలతోనే లీకులు, రద్దులు
- కేసీఆర్ అసమర్థతతోనే ఉద్యోగాల జాప్యం
- యూపీఎస్సీ తరహాలో కమిషన్‌ను తీర్చిదిద్దుతాం
- ఈ ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు నింపాలి
- సమూల ప్రక్షాళనకు సహకరించండి
- పారదర్శకతకు మార్గాలు చూపండి
- యూపీఎస్సీ చైర్మన్‌ను కోరిన సీఎం రేవంత్
- ఉత్తమ్‌తో కలిసి చైర్మన్‌తో గంటన్నర భేటీ
- టీఎస్‌పీఎస్సీలో అందరికీ శిక్షణకు విజ్ఞప్తి
- అంగీకరించిన యూపీఎస్సీ చైర్మన్ మనోజ్ సోనీ
- వెనకబడిన ప్రాంతాలకు 1800 కోట్ల నిధులేవీ?
- ఆర్థిక మంత్రి నిర్మలతో భేటీలో రేవంత్ ప్రస్తావన
- మిలిటరీ భూములపై రక్షణ మంత్రితో భేటీ



సీకే న్యూస్ హైదరాబాద్ : ఈ ఏడాది చివరికల్లా రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడానికి వీలుగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేయాలనుకుంటున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రక్షాళన కార్యక్రమానికి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సహాయం కావాలని అభ్యర్థించారు. శుక్రవారం ఆయన తన మంత్రివర్గ సహచరుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి యూపీఎస్సీ కార్యాలయాన్ని సందర్శించారు. యూపీఎస్సీ చైర్మన్ మనోజ్ సోనీ, కార్యదర్శి శశిరంజన్ కుమార్‌తో గంటన్నర పాటు భేటీ అయ్యారు. యూపీఎస్సీ తరహాలో టీఎసపీఎస్సీని తీర్చిదిద్దేందుకు సోనీ సహకారం కోరారు. యూపీఎస్సీలో పారదర్శకత, అవినీతి మరక లేకుండా ఇంత సుదీర్ఘ కాలం పాటు అత్యంత సమర్థవంతంగా పని చేయడంపై సీఎం ఆరా తీశారు. వందేళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన యూపీఎస్సీ నిర్దిష్ట కాలపరిమితిలోనే నోటిఫికేషన్‌లు జారీ చేయడం, పరీక్షలు, ఇంటర్వ్యూల నిర్వహణ, నియామక ప్రక్రియను చేపట్టడం.. అన్నింటా

వివరాలు 2లో..

## వైసీపీ నుంచి మేం వెళ్లిపోతున్నాం

రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

సజ్జల తనకు టికెట్ లేదన్నారన్న కాపు రామచంద్రారెడ్డి

కనీసం సీఎంను కలిసే అవకాశం కూడా ఇవ్వలేదని వెల్లడి

ఇంతకంటే అవమానం మరొకటి లేదని వ్యాఖ్యలు

ఇతర పార్టీల్లో అవకాశం వస్తే సద్వినియోగం చేసుకుంటామని వివరణ

అవకాశం రాకపోతే ఇండిపెండెంట్ గా అయినా పోటీ చేస్తామని స్పష్టీకరణ

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ :వైసీపీలో టికెట్ల వ్యవహారం మరింత ముదురు తోంది. ఇప్పటికే పలువురు పార్టీని వీడారు. ఆ బాటలోనే మరికొందరు నడిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజాగా రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కూడా వైసీపీకి గుడ్ బై అంటూ వ్యాఖ్యానించారు. కాపు రామచంద్రారెడ్డి సీఎం జగన్ ను కలిసి మాట్లాడేందుకు తాడేపల్లి వచ్చారు. అయితే ఆయనకు అపాయింట్ మెంట్ దక్కలేదు. దాంతో, ఆయన తీవ్ర ఆవేదనతో



## తెలంగాణ కొత్త హైకోర్టు భవన నిర్మాణానికి 100 ఎకరాల కేటాయింపు

బుద్వేల్, రాజేంద్రనగర్‌లో 100 ఎకరాల్లో కొత్త హైకోర్టు నిర్మాణానికి ప్రభుత్వ నిర్ణయం

భూమిని కేటాయిస్తూ జీవో విడుదల

వారసత్వ కట్టడంగా పాత భవనం!

సీకే న్యూస్ హైదరాబాద్ :తెలంగాణలో కొత్త హైకోర్టు భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. హైకోర్టు నిర్మాణానికి 100 ఎకరాల భూమిని కేటాయిస్తూ శుక్రవారం జీవోను విడుదల చేసింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం ప్రేమావతిపేట్, బుద్వేల్ గ్రామ పరిధిలోని 100 ఎకరాలను న్యాయశాఖకు కేటాయిస్తున్నట్లు జీవో నెంబర్ 55లో పేర్కొంది. బుద్వేల్‌లోని 2500 ఎకరాలను వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయానికి 1966లో అప్పటి ప్రభుత్వం కేటాయించింది. ఆ భూమిలోని 100 ఎకరాలను హైకోర్టు భవనానికి కేటాయించాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం జీవోలో పేర్కొంది. ఈ స్థలంలో నూతన హైకోర్టు భవన నిర్మాణం జరిగే వరకు హైకోర్టు కార్యకలాపాలు అన్నీ పాత భవనంలోనే జరుగుతాయి. ఆ తర్వాత దానిని వారసత్వ కట్టడంగా పరిరక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.





## జేఎన్టీయూ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న ఇస్రో చైర్మన్ సోమ్ నాథ్

- ఇస్రో విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న డాక్టర్ సోమ్ నాథ్
- గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన జేఎన్టీయూ-హైదరాబాద్
- వర్సిటీలతో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నామన్న సోమ్ నాథ్
- తక్కువ ఖర్చుతో ప్రాజెక్టులు చేపడతామని వెల్లడి

వివరాలు 2లో..

# ఆగి ఉన్న ఆటోను ఢీకొన్న డీసీఎం... ఐదుగురి దుర్మరణం

మృత్యు శకటంలా దూసుకొచ్చిన ఓ వ్యాను బీభత్సమే సృష్టించింది. రోడ్డును దాటుతున్న ఆటోను, ఓ బైక్‌ను ఢీకొట్టింది! ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు చిన్నారులు సహా నలుగురు.. రోడ్డు దాటుతున్న ఓ బాలుడు దుర్మరణం పాలయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలోని ప్రధానకూడలి వద్ద శుక్రవారం సాయంత్రం ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చెల్లాచెదురుగా పడ్డ మృతదేహాలు.. రక్త ధారలతో ఘటనాస్థలిలో భీతావహ పరిస్థితి నెలకొంది. బాలానగర్ మండల కేంద్రంలోని సంతబజారులో ఎప్పటిలాగే శుక్రవారం సంత జరిగింది. మోతీఘనపూర్, నందారం, కల్లేపల్లి గ్రామాలకు చెందిన 15 మంది అంగట్లో కూరగాయలు కొనుక్కొని ఆటోలో తిరుగు ప్రయాణమయ్యారు. ఈ ఆటో రోడ్డు దాటుతుండగానే హైదరాబాద్ నుంచి జడ్చర్ల వైపు వెళు‌‌న్న డీసీఎం అతివేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టింది. అదే వేగంలో ఓ బైకును ఢీకొట్టింది. ఆటోలో ఉన్నవారిలో బీబీనగర్‌కు చెందిన జున్ను (2), పన్నీ (65), మోతీఘనపూర్‌కు చెందిన పింకీ (8), అక్కడికక్కడే మృతిచెందారు. ఆటోలోని ప్రయాణికుల్లో మోతీఘనపూర్‌కు చెందిన సునీత (32) తీవ్ర గాయాలయ్యాయి. ఇక తల్లిదండ్రులతో కలిసి రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురైన ఆటో తగలడంతో బాలానగర్‌కు చెందిన జశ్వంత్ (10)కూ గాయాలయ్యాయి. సునీత, జశ్వంత్‌ను మహబూబ్‌నగర్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. రోడ్డు దాటుతుండగా మౌనిక అనే మహిళ, బైకుపై ఉన్న ఇద్దరూ తీవ్ర గాయాలయ్యాయి. ఈ ముగ్గురూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

**స్థానికుల రాస్తారోకో**

బాలానగర్ మండల కేంద్రంలోని ముఖ్యకూడలిలో మృతుల కుటుంబసభ్యులు, స్థానికులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ప్రమాదానికి పోలీసుల అలసత్వమే కారణమంటూ జాతీయ రహదారిపై బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తతంగా మారడం, దాడులు జరిగే అవకాశం ఉండటంతో అక్కడి నుంచి బాలానగర్ ఎస్సై శ్రీనివాసులు వెళ్లిపోయారు. తర్వాత అక్కడికి జడ్చర్ల రూరల్ సీఐ జమ్ములప్ప, రాజాపూర్ ఎస్సై వెంకట్‌రెడ్డి చేరుకోగా వారిపై జనం దాడికి ప్రయత్నించారు. అనంతరం ఆటో, బైకును ఢీ కొట్టిన డీసీఎంకు బాధిత కుటుంబాల సభ్యులు, స్థానికులు నిప్పంటించారు. మృతుల కుటుంబసభ్యులు, స్థానికులు 2 గంటలపాటు రోడ్డుపై బైఠాయించడంతో రహదారికి ఇరువైపులా 10 కిలోమీటర్ల మేర వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

**టిప్పర్ ఢీకొట్టడంతో తండ్రీకొడుకులు..**

హైదరాబాద్ శివారు కుంట్లూరు సమీపంలో ఘోరం జరిగింది. ఓ బైక్‌ను టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు తండ్రీకొడుకులు దుర్మరణంపాలయ్యారు. టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం అని భావిస్తున్నారు. పోలీసులు, మృతుల బంధువుల కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుత్బుల్లాపూర్‌లో కుతాడి కుమార్ (40), సుగుణ దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి కుమారులు ప్రశాంత్, ప్రదీప్(13), మదన్ ఉన్నారు. కుంట్లూరు రావినారాయణరెడ్డి కాలనీకి సమీపంలో సీపీఐ ఆధ్వర్యంలో సుమారు ఏడాది కిందట గుడిసెలు వేశారు. ఆ గుడిసెల్లో కుమార్ దంపతులు కూడా ఒక గుడిసె వేసుకున్నారు. గురువారం రాత్రి కుమార్, సుగుణ తమ రెండో కుమారుడు ప్రదీపను తీసుకొని గుడిసె వద్దకు వెళ్లారు. రాత్రి అక్కడే పడుకున్నారు. తాను పనికి వెళ్లాల్సి ఉండటం, ప్రదీప్ బడికి వెళ్లాల్సి ఉండటంతో కొడుకును బైక్‌పై ఎక్కించుకొని కుమార్ తెల్లవారుజామున 4:45కు కుత్బుల్లాపూర్‌లోని ఇంటికి బయలుదేరాడు. పాపయ్యగూడ చౌరస్తా వద్ద వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను వెనుక నుంచి వేగంగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టింది. కుమార్‌పై నుంచి టిప్పర్ చక్రాలు వెళ్లడంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. టిప్పర్ ముందు భాగంలో బైకుతో పాటు ప్రదీప్ ఇరుక్కుపోగా సుమారు 100 మీటర్ల మేర ముందుకు లాక్కుపోయింది. ఈ క్రమంలో బైకు పెట్రోల్ ట్యాంక్ పగిలి మంటలు చెలరేగాయి. ఆ మంటల్లోనే బాలుడు ప్రదీప్ మృతదేహం పూర్తిగా కాలిపోయింది. బయలుదేరిన కొద్దిసేపటికే భర్త, కుమారుడు ఇక లేరని తెలిసి.. సుగుణ గుండెలవిసేలా రోదించింది.

# నిధులు విడుదల చేయండి

- మొదటి పేజి తరువాయి

పారదర్శకత పాటించడం అభినందనీయమని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. టీఎస్పీఎస్సీని యూపీఎస్సీ అడుగుజాడల్లోనే తీర్చిదిద్దాలని భావిస్తున్నామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం టీఎస‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకాలను కూడా రాజకీయం చేసిందని, దాన్నో రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చిందని, ఆ కారణంగానే వరుసగా పేపర్ లీకులు జరిగాయని ఈ సందర్భంగా రేవంత్ ప్రస్తావించారు. టీఎస‌పీఎస్సీ ఆధ్వర్యంలో జరిగిన నోటిఫికేషన్ల జారీ, పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి మొత్తం ఒక ప్రహసనంలాగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.

నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా తెలంగాణ ఏర్పడితే, కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం నిర్లక్ష్యం, అసమర్థత కారణంగా నియామకాల లక్ష్యం నెరవేర్చడంలో తీవ్ర జాప్యం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలోనే రాజకీయ ప్రమేయం లేకుండా చైర్మన్, సభ్యుల నియామకం చేపట్టాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. టీఎస‌పీఎస్సీలో అవకతవలకు తావు లేకుండా సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో నూతన విధానాలు, పద్ధతులను పాటించాలని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియామకాల ప్రక్రియ మీద దృష్టి సారించడం అభినందనీయమని యూపీఎస్సీ చైర్మన్ ప్రశంసించారు. యూపీఎస్సీలోనూచైర్మన్, సభ్యుల నియామకంలో రాజకీయ ప్రమేయానికి తావు ఉండదని చెప్పారు. సమర్థత ఆధారంగా ఎంపిక ఉంటుందని తెలిపారు. టీఎస‌పీఎస్సీని యూపీఎస్సీ తరహాలో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర కమిషన్‌లో చైర్మన్‌తోపాటు సభ్యులందరికీ శిక్షణ ఇచ్చేందుకు యూపీఎస్సీ చైర్మన్ అంగీకరించారు. టీఎస్పీఎస్సీ సచివాలయ సిబ్బంది కూడా అవగాహన తరగతులు నిర్వహించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, టీఎస‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ పాల్గొన్నారు.

**నిధులు విడుదల చేయండి**

రేవంత్, ఉత్తమ్‌లు శుక్రవారం సాయంత్రం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలసీతారామన్‌తో ఆమె కార్యాలయంలో భేటీ అయ్యారు. తెలంగాణకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కింద కొన్నేళ్లుగా పేరుకుపోయిన బకాయిలు రూ.1800 కోట్లు విడుదల చేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. 15వ ఆర్థిక సంఘం నుంచి తెలంగాణకు రావాల్సిన రూ.2,233.54 కోట్లు త్వరగా విడుద ల చేయాలని కోరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

**రక్షణ శాఖ భూములు బదలాయించండి**

హైదరాబాద్‌లో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ పరిధిలో ఉన్న భూములను కేటాయించాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ విజ్ఞప్తి చేశారు. ఉత్తమ్‌తో కలిసిరేవంత్ రక్షణ మంత్రిని ఆయన నివాసంలో కలిశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మెహదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామని, ఇందుకోసం అక్కడ ఉన్న రక్షణ శాఖ భూమి 0.21 హెక్టార్లను బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ కొద్ది భాగం తప్ప మిగతా స్కైవే పూర్తయిందని తెలిపారు. రక్షణ మంత్రి అందుకు సుముఖత వ్యక్తం చేశారు. రాజీవ్ రహదారిలో ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగు రోడ్డు జంక్షన్ వరకు 11.30 కిలోమీటర్ల పొడవున ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంపుల నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి బదిలీ చేయాలని రేవంత్ ప్రస్తావించారు. నాగ్‌పూర్ హైవే(ఎన్‌హెచ్-44)పై ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగ్ రోడ్డు వరకు 18.30 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదించామని, 12.68 కిలోమీటర్ల పొడవున ఉన్న 56 ఎకరాల రక్షణ శాఖ భూములు బదిలీ చేయాలని కోరారు. రాష్ట్రంలో సైనిక పాఠశాల ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఢిల్లీలో బిజీబిజీగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వచ్చిన సీఎం రెండు రోజుల పాటు తీరిక లేకుండా గడిపారు. తొలి రోజు గురువారం రాష్ట్ర పునర్విభజన చట్టం సమస్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను, హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం కేంద్ర గృహ నిర్మాణ పట్టణాభివృద్ధి మంత్రి హర్‌దీపసింగ్ పురీతో భేటీ అయ్యారు. రెండో రోజూ ఢిల్లీలో అంతే బిజీగా గడిపిన సీఎం రాత్రి హైదరాబాద్‌కు బయలుదేరారు.

# సంక్షేమ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

- మొదటి పేజి తరువాయి

టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... ప్రజలకు లబ్ది కలిగిస్తున్న సంక్షేమ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు లబ్ది కలిగించే సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేయడం పట్ల బీఆర్ఎస్ పార్టీ తరఫున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. గృహలక్ష్మి, దళితబంధు, గొర్రెల పంపిణీ వంటి పథకాలను రద్దు చేయకుండా లబ్దిదారుల తరఫున ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. దళితబంధు, గొర్రెల పంపిణీ రద్దు చేయడమంటే బలహీనవర్గాలకు, దళితులకు తీరని ద్రోహం చేసినట్లే అని మండిపడ్డారు. పట్టణాలకు గత ప్రభుత్వం కేటాయించిన నిధులు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్ల వంటి అభివృద్ధి కార్యక్రమాలను కూడా రద్దు చేస్తోందన్నారు.

# వేర్వేరుగా ఉప ఎన్నిక

- మొదటి పేజి తరువాయి

ఈసీ స్పష్టంగా పేర్కొంది. రెండింటికీ బ్యాలెట్ పేపర్లను సైతం వేర్వేరు సెట్స్ సిద్ధం చేయాలని, ఒకటి తెలుపు, మరోటి గులాబీ రంగులో ముద్రించాలని వివరించింది. పోలింగ్ స్టేషన్లనూ విడిగానే ఏర్పాటు చేయాలంది. ఓటర్ల జాబితా కూడా విడివిడిగా రూపొందించాలని నిర్దేశించింది. ఓట్ల లెక్కింపు కూడా విడివిడిగానే జరుగుతుందనీ పేర్కొంది. ఎన్నికల అధికారులు సహా అన్నీ వేర్వేరుగానే ఉండాలని నిర్దేశించింది. అభ్యర్థులు నామినేషన్లలోనే తాము పోటీ చేయాలనుకున్న పదవి (కడియం శ్రీహరి, కౌశిక్‌రెడ్డి) గురించి ప్రస్తావించాలని నిర్దేశించింది. రాష్ట్రంలో రెండు సీట్లు ఖాళీ అయితే రెండింటికీ కలిపి ఒకే నోటిఫికేషన్ జారీ చేయడం ఆనవాయితీగా ఉంది. అప్పుడు మొత్తం ఎమ్మెల్యేల సంఖ్యను ఎన్నుకోవాల్సిన సభ్యుల సంఖ్య ౦1 తో భాగించి.. వచ్చిన సంఖ్యకు ఒకటి కలుపుతారు. అంతమంది ఎమ్మెల్యేల బలం ఉన్నవారు ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. ఉదాహరణకు, 120 మంది ఎమ్మెల్యేలు ఉన్నారనుకుంటే దానిని మూడుతో భాగిస్తారు. వచ్చిన 40కి ఒకటి కలిపి 41 మంది ఎమ్మెల్యేల బలం వచ్చిన వారిని గెలిచినట్లు ప్రకటిస్తారు. ఇక, రాజీనామా చేసిన ఇద్దరు ఎమ్మెల్సీలకూ వేర్వేరు పదవీ కాలాలు ఉన్నప్పుడు మాత్రమే వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేసి, వేర్వేరుగా ఎన్నికలు నిర్వహిస్తారు. అప్పుడు మొత్తం ఎమ్మెల్యేలు ఆయా అభ్యర్థులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. కానీ, ఇక్కడ కడియం, కౌశిక్ రెడ్డి ఇద్దరి పదవీ కాలాలూ నవంబరు 30, 2027తో ముగుస్తున్నాయి. అయినా, ఇద్దరూ ఖాళీ చేసిన పదవులను విడివిడిగా భర్తీ చేయడానికి ఈసీ షెడ్యూలు విడుదల చేసింది. ఇప్పుడు ఒక్కో ఎమ్మెల్సీని ఎన్నుకోవడానికి మొత్తం 119 మంది ఎమ్మెల్యేలూ ఓటర్లుగా ఉంటారు. అప్పుడు మెజారిటీ ఓట్లు ఉన్నవారే గెలుస్తారు. రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెసకే మెజారిటీ ఉంది. కనక రెండు సీట్లనూ కాంగ్రెస్ పార్టీయే గెలుచుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో సీఈసీ వివరణ కోరుతూ అసెంబ్లీ కార్యాలయ వర్గాలు లేఖ రాశాయి. శనివారం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను సంప్రదిస్తామని చెప్పాయి.

**యూపీలో ఏం జరిగింది?**

ఉత్తరప్రదేశ్ 2023 మే 29న జరిగిన శాసనమండలి ఎన్నికల్లో రెండు క్యాజువల్ వేకెన్సీలకు పోలింగ్ జరిగింది. ఆ రెండు పదవుల టర్మ్‌లు వేర్వేరుగా ఉన్నాయి. ఖాళీ చేసిన రెండు స్థానాల్లో ఒక దానికి 2027 జనవరి 30 వరకు పదవీకాలం ఉండగా, రెండో దానికి 2028 జూలై 6 వరకు పదవీకాలం ఉంది. సభ్యుడి మరణం లేదా రాజీనామా కారణం ఏర్పడిన క్యాజువల్ వెకెన్సీ కావడంతో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు రెండింటికీ వేర్వేరుగా ఎన్నికలు జరిపారు. 396 మంది ఎమ్మెల్యేలు రెండు సీట్లకు వేర్వేరుగా ఓట్లేయగా రెండింటినీ బీజేపీ సునాయాసంగా గెలుచుకుంది. ఆ పార్టీ అభ్యర్థులిద్దరూ మానవేంద్రసింగ్, పదమ్‌సింగ్ చౌదరి చెరో 164 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

# జేఎన్టీయూ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న ఇస్రో చైర్మన్ సోమ్ నాథ్

భారత అంతరిక్ష పరిశోధ్న సంస్థ ఇస్రోను విజయాల బాటలో నడిపిస్తున్న ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ సోమ్ నాథ్ కు జేఎన్టీయూ-హైదరా బాద్ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఇవాళ హైదరాబాదులో జేఎన్టీయూ 12వ స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇస్రో చైర్మన్ సోమ్ నాథ్ కూడా హాజరయ్యారు. జేఎన్టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి చేతులమీదుగా డాక్టరేట్ అందుకున్న అనంతరం సోమ్ నాథ్ ప్రసంగించారు. ఓటమి విజయానికి పాఠం వంటిదని అన్నారు. తాను కూడా రాకెట్ డిజైనింగ్ లో అనేక తప్పులు చేశానని, వాటి నుంచే నేర్చుకుని ముందుకెళ్లానని వివరించారు. చంద్రయాన్-3 విజయం యావత్ భారతదేశం గర్వపడేలా చేసిందని చెప్పారు. కాగా, తక్కువ వ్యయంతో ప్రాజెక్టులు చేపట్టడంపై దృష్టి సారించామని, వర్సిటీలతో కలిసి పనిచేయడంపై వీసీతో చర్చించామని డాక్టర్ సోమ్ నాథ్ తెలిపారు.


# వైసీపీ నుంచి మేం వెళ్లిపోతున్నాం

- మొదటి పేజి తరువాయి

మీడియాతో మాట్లాడారు. జగన్ ను నమ్ముకుని కాంగ్రెస్ నుంచి వచ్చామని, కానీ తమ జీవితాలు సర్వనాశనం అయ్యాయని వ్యాఖ్యానించారు.

సర్వే పేరు చెప్పి టికెట్ లేదనడం తీవ్రంగా బాధించిందని, నమ్మించి గొంతు కోశారని వాపోయారు. నా ఆవేదనను సీఎంతో చెప్పుకునేందుకు తాడేపల్లి వస్తే, కనీసం కలిసేందుకు కూడా అవకాశం ఇవ్వలేదు అని ఆరోపించారు. ఉదయం వచ్చానని, కానీ సీఎం బిజీగా ఉన్నారంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు కూర్చోబెట్టి పంపించేశారని వెల్లడించారు. ఇంతకంటే అవమానం మరొకటి లేదని, వైసీపీ నుంచి వెళ్లిపోతున్నామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో కల్యాణదుర్గం నుంచి తాను, రాయదుర్గం నుంచి తన భార్య కానీ, కొడుకు కానీ స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తామని కాపు రామచంద్రారెడ్డి వెల్లడించారు. "పలుమార్లు టికెట్ వద్దని చెప్పాను... అయినా కూడా, ప్రభుత్వం వస్తే మంత్రి పదవి ఇస్తామని చెప్పి 2014లోనూ. 2019లోనూ నాకు టికెట్ ఇచ్చారు. కానీ మంత్రి పదవి ఇవ్వలేదు. అయినా మేం దానిపై ఎప్పుడూ అడగలేదు. మంచి జరిగినా ముఖ్యమంత్రి గారి నుంచే, చెడు జరిగినా ముఖ్యమంత్రి గారి నుంచే. ఇప్పుడు మాకు మంచి చేసే అవకాశం లేదు, చెడు చేసే అవకాశం లేదు. ఈ దరిద్రపు సర్వేలు ఏవైతే ఉన్నాయో మాకు తెలియదు. నీకు టికెట్ ఇవ్వడం లేదు అని సజ్జల రామకృష్ణారెడ్డి గారు చెప్పారు. సీఎం గారికి చెప్పుకుంటాం అని ఎంత అడిగినా అవకాశం ఇవ్వలేదు. ఇతర పార్టీల్లో (టీడీపీ, జనసేన) ఏ అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకుంటాం. ఏ అవకాశం రాకపోయినా ఇండిపెండెంట్ గా అయినా పోటీ చేసి తీరుతాం" అని కాపు రామచంద్రారెడ్డి భావోద్వేగభరితంగా చెప్పారు.ధ

# మునుగోడు కొత్త రికార్డు... ఒక్క పిలుపుతో 2 వేల బెల్ట్ షాపులు ఔట్




హైదరాబాద్/నల్లగొండ: అడుగే కదిలింది.. తోడై నిలిచింది.. ఊరే కదిలింది.. దారై సాగింది.. అన్న చందంగా బెల్టుషాపులు లేని మునుగోడు ఆవిష్కృతమైంది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపు కొత్త అధ్యాయానికి మలుపుగా మారింది. మద్యం మత్తులో అనేక కుటుంబాలు ఆగమైపోతున్నాయని, తాను ఎమ్మెల్యేగా గెలువగానే బెల్టుషాపులను రద్దు చేస్తానని మాట ఇచ్చిన కోమటిరెడ్డి దానిని నెగ్గించుకున్నారు. తన పదవి కంటే బెల్ట్ షాపుల నిర్మూలనే ముఖ్యమని అనేక సమావేశాల్లో చెప్పిన కోమటిరెడ్డి ఎమ్మెల్యేగా గెలవగానే కార్యాచరణ ప్రారంభించి విజయం సాధించారు. ఇందుకోసం ఆయన ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగి నెల రోజుల వ్యవధిలోనే బెల్ట్ షాపులను నిర్మూలించారు.

**ప్రత్యేక కమిటీలు.. ప్రజా చైతన్యం**

మునుగోడు ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డి గెలుపొందగానే.. ఏడు మండలాల్లోని 159 గ్రామ పంచాయతీలు, రెండు మండలాల పరిధిలోని 30 వార్డుల్లో బెల్టు షాపుల నిర్మూలనపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఇందుకోసం ప్రత్యేకంగా కమిటీలు వేశారు. ఈ కమిటీలు బెల్టు షాపులను గుర్తించి వాటిని నడుపుతున్న వారికి కౌన్సెలింగ్ చేశాయి. ఇందుకు ఎక్సైజ్, పోలీసు అధికారులు సహకరించారు. బెల్టుషాపులపై ఆధారపడి ఉన్న కుటుంబాల జాబితాను తెప్పించుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ పరంగా, తాను వ్యక్తిగతంగా సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. దీంతో వాళ్లంతా స్వచ్ఛందంగా బెల్టుషాపుల నిర్వహణ నుంచి తప్పుకొన్నారు. దీంతో మునుగోడు సెగ్మెంట్ పరిధిలో 2 వేల బెల్టు షాపులు మూతపడ్డాయి. తన పిలుపునకు సహకరించి బెల్ట్ షాపులను తీసేసిన కుటుంబాలతో ఎమ్మెల్యే స్వయంగా భేటీ కానున్నారు.

# బర్డ్‌ఫ్లూతో మృతి చెందిన ధ్రువపు ఎలుగుబంటి.. ప్రపంచంలో ఇదే తొలికేసు!

బర్డ్‌ఫ్లూకు కారణమైన హెచ్5ఎన్1 వైరస్ ప్రపంచవ్యాప్తంగా పాకిన వేళ ఓ ధ్రువపు ఎలుగుబంటి దాని బారినపడి మృతి చెందడం కలకలం రేపింది. బర్డ్‌ఫ్లూతో ఓ ధ్రువపు ఎలుగుబంటి మృతి చెందడం ప్రపంచంలోనే ఇదే తొలిసారని అలాస్కా పర్యావరణ పరిరక్షణ విభాగాన్ని ఉటంకిస్తూ 'ది గార్డియన్' పేర్కొంది. గతేడాది డిసెంబరులో ఇది ఉత్కియాగ్విక్‌లో మృతి చెంది కనిపించింది. ఇన్ఫెక్షన్ సోకిన పక్షుల కళేబరాల నుంచి దానికి బర్డ్ ఫ్లూ సోకి ఉంటుందని అలాస్కా పశువైద్య నిపుణుడు ఒకరు తెలిపారు. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేటివ్ నేచర్ (ఐయూసీఎన్) రెడ్‌లిస్ట్‌లో ధ్రువపు ఎలుగుబంట్లు అంతరించిపోయే జంతువుల జాబితాలో ఉన్నాయి. వాతావరణ మార్పుల కారణంగా మంచు వేగంగా కరిగిపోతుండడంతో ఐయూసీఎన్ వీటిని అంతరించిపోయే జంతువుల జాబితాలో చేర్చింది. కాగా, హెచ్5ఎన్1 వైరస్ కారణంగా మరిన్ని ధ్రువపు ఎలుగుబంట్లు ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని పశువైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2021లో వెలుగు చూసిన హెచ్5ఎన్1 వైరస్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది పక్షులు మరణిస్తాయని అంచనా వేశారు.

2022 నాటికి ఈ వైరస్ 80కిపైగా దేశాలకు పాకింది. ఈ వైరస్ తొలుత అటవీ జల పక్షుల నుంచి వ్యాప్తి చెందింది. ఆ తర్వాత పౌల్ట్రీ, ఇతర పక్షి జాతులకు ముప్పుగా పరిణమించింది. బ్లాక్, బ్రౌన్ ఎలుగుబంట్లు సహా వేలాది జంతువులు ఈ వైరస్ కారణంగా మృత్యువాత పడ్డాయి. ఇటీవలి కాలంలో అలాస్కాలో బట్టతల గద్దలు, నక్కలు, కిట్టీవేక్స్ పక్షులు మృతి చెందాయి. అయితే, ధ్రువపు ఎలుగుబంటి మృతి చెందడం మాత్రం ఇదే తొలిసారి.

# మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం.

● ఏ జె ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో.



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 5. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధి లోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన ఏ జే ర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేట్ జంగారెడ్డి సౌజన్యంతో మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఫౌండేషన్ అధినేత ప్రారంభోత్సవం చేసినారు క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనే జట్లు క్రమశిక్షణతో ప్రతిరోజు ప్రోగ్రామును టైమును ఫాలో అయ్యి టోర్నమెంట్ సాఫీగా జరిగే విధంగా అందరూ కృషి చేసి విజయవంతం చేయాలని మాట్లాడినారు. గెలుపొందిన టీము వారికి ఫస్ట్ ప్రైస్. సెకండ్ ప్రైజు. మనీ. లాస్ట్ రోజు గ్రాండ్ గా సెలబ్రేషన్ ఉంటుందని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో పైల్వాన్ పురం గ్రామ పెద్దలు నాయకులు ఏ జే ఆర్. ఫౌండేషన్ మెంబర్స్ పాల్గొన్నారు.

# మొగిలిపాక గ్రామంలో 6 గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణకు ప్రారంభోత్సవం.



సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 5. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో.

ఈరోజు ఆరు గ్యారెంటీ పథకాలకు.దరఖాస్తుల స్వీకరణ ప్రారంభోత్సవంలొ పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల కోర్ కమిటీ సభ్యులు.మామిడి సత్తిరెడ్డి. మాజీ నీటి సంఘం చైర్మన్. జయసింహారెడ్డి. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బ ఎల్లయ్య గౌడ్. మాట్లాడుతూ. తెలంగాణలో 6. గ్యారెంటీ సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాల వారికి అందరికీ అందే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందని ఎవరు అధైర్య పడవద్దని ఇతర పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని అందరూ దరఖాస్తు చేసుకోవాలని మాట్లాడినారు. ఈ దరఖాస్తు ప్రారంభోత్సవంలో గ్రామ సర్పంచి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది వార్డు నెంబర్లు గ్రామ పెద్దలు రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ అభయస్తం ప్రజ దరఖాస్తుల స్వీకరణ చందాయి పేటలో



సీ కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 05 :
మెదక్ జిల్లా చేగుంట మండల్ చందాయి పేట గ్రామంలో ఈరోజు ప్రజాపాలన అభయాహస్తం ఐదు గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక సర్పంచ్ బుడ్డస్వర్ణలతభాగ్యరాజ్. మరియు అధికారులు .సర్పంచ్ మాట్లాడుతూ మహాలక్ష్మి ,రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత,పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఒక్కరూ వీటిని ఉపయోగించుకోవాలని న్యూ రేషన్ కార్డు లేని వాళ్ళు మరియు అందరూ దరఖాస్తులు రేపటిలోగా గ్రామపంచాయతీ దగ్గర దరఖాస్తు చేసుకోగలరు.మరియు రామారావు సారథ్యంలో సాంస్కృత కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది,ఉపసర్పంచ్ సంతోష్ కుమార్,%వీూా%హనుమంతరావు, సీనియర్అసిస్టెంట్ శ్రీశైలం,%ూూా% శ్వేత,సెక్రెటరీ కృష్ణ,%=×%సంతోష్,ఐసిడిసి సూపర్వైజర్ సువర్ణ,%ూచీవీ% అనురాధ,సబ్ ఇంజనీర్ వంశీ,ఏఈఓ అశోక్ రెడ్డి,ఏఈఓ ప్రవీణ్, చేగుంట పిఎస్ కానిస్టేబుళ్లు వెంకటేష్, మౌనిక,%ఖీూా% ప్రదీప్,%ఝు%స్వామి,వార్డ్ మెంబర్లు, కో కోఆప్షన్ మెంబర్లు ఆశవర్కర్లు,వివోలీడర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య గారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంను స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల కోసం ఎవరికి ఎటువంటి లంచాలు ఇవ్వద్దు

● ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి.



సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.వేంసూర్ గ్రామం లో శుక్రవారం ప్రజా పాలనా అభయ హస్తం గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులు గల ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందుతాయి అని ఎవరు ఎటువంటి లంచాలు ఇవ్వద్దు అని ముఖ్యం గా కళ్యణ లక్ష్మి పథకం, రైతు భీమా పథకం మరియు డెత్ సర్టిఫికెట్ కొరకు కొంతమంది డబ్బులు పేద వారి నుండి వసూలు చేస్తున్నారు అని తెలిసింది,ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం,ఎవరైనా అడ్డదారులు తొక్కుతూ ప్రభుత్వనికి చెడ్డ పేరు తీసుకువస్తే వదిలే ప్రసక్తే లేదు అని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి , ఖమ్మం జిల్లా మంత్రివర్యులు బట్టి కి, తుమ్మల కి, పొంగులేటి కి నా ధన్యవాదములు తెలుపుతూ ప్రజా పాలనా రాష్ట్ర ప్రభుత్వం నిరంతర ప్రక్రియ మరల 4 నెలలు తరువాత తిరిగి మరల ప్రజా పాలనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది అని ప్రజలకు తెలిపినారు.

ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఫైజుద్దీన్ , ఎమ్ అర్ ఓ, డి టి , వేంసూర్ మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన సండ్ర వెంకటవీరయ్య .



సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ సండ్ర -మహేష్ యువసేన వల్లభనేని పవన్, పర్వతనేని వేణు లచే ప్రచురించబడిన నూతన సంవత్సర శుభాకాంక్షలు క్యాలెండర్ ను సండ్ర వెంకట వీరయ్య క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపీపీ లాక్కినేని అలేఖ్య వినీల్, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ శంకరరావు, వీరపనేని బాబీ, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు అద్దంకి అనిల్, గుండ్ర రఘు, నాయకులు నరుకుల్ల శ్రీనివాసరావు, మాధురి మదు, రతికంటి సత్యనారాయణ, జొనల్ అద్యక్షులు కొడిమెళ్ల అప్పారావు, మోరంపూడి ప్రసాద్, పాలకుర్తి రాజు తదితులున్నారు.

# వెల్వర్తి గ్రామంలో ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు ప్రారంభోత్సవం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 5. యాదాద్రి భువనగిరి జిల్లా
వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో ఈరోజు ప్రజా పాలన కార్యక్రమంలో అభయ హస్తం 6 గ్యారంటీ పథకాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభోత్సవం గ్రామ సర్పంచి అన్నమేరి శౌరి పాల్గొని ప్రారంభోత్సవం చేసినారు ఆమె దరఖాస్తు ఇస్తూ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో అందరూ ఈ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రతి ఒక్కరికి అవకాశం ప్రభుత్వము అందిస్తుందని అర్హులైన ప్రతి వారికి సంక్షేమ పథకాలు వర్తిస్తాయని ఈ అవకాశము గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు రెవెన్యూ సిబ్బంది హెల్త్ డిపార్ట్మెంట్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జంగారెడ్డిపల్లి గ్రామంలో ప్రజా పాలన 6 గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభోత్సవం.



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 5. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో ఈరోజు 6 గ్యారంటీ పథకాల దరఖాస్తులకు స్వీకరణకు ప్రారంభోత్సవం చేసిన గ్రామ సర్పంచ్ శివరాత్రి లక్ష్మమ్మ.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది వార్డు నెంబర్లు గ్రామ పెద్దలు పోలీస్ సిబ్బంది రెవెన్యూ డిపార్ట్మెంట్ హెల్త్ డిపార్ట్మెంట్ మరియు స్పెషల్ ఆఫీసర్ అధికారులు పాల్గొన్నారు.

# అభయహస్తం క్రింద ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చడం జరుగుతుంది.....





ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 05:అభయహస్తం క్రింద ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తెలిపారు.శుక్రవారం నాడు గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూలులో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రభుత విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మధ్యకే వచ్చిందని, అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించేందుకు జిల్లా,మండల యంత్రాంగం మొత్తం ప్రజల మధ్యకే వచ్చిందని,ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే అందించిందని, యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని,అలాగే ఉచిత వైద్య సహాయం కార్పోరేటు ఆసుపత్రుల స్థాయిలో అందాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్యశ్రీ క్రింద 5 లక్షలను పది లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు.గ్యారెంటీ పథకాలు ప్రతి పేదవానికి అందాలని,ఒక రూపాయి ఖర్చు కాకుండా పూర్తి పారదర్శకంగా ఒక్క దరఖాస్తుతో 5 గ్యారెంటీ పథకాలు అమలు జరుగుతాయని,రేషన్ కార్డులు లేనివారికి మంజూరు చేయడం జరుగుతుందని, జిల్లా మంత్రుల సహకారంతో రోడ్లు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గుండాల మండలాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణారెడ్డి అభయహస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను,దరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరిస్తూ, గ్రామంలో 6 వ తేదీ వరకు కూడా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,రేషన్ కార్డు లేకపోయినా కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని. స్వీకరించిన దరఖాస్తులను క్రోడీకరించి కంప్యూటరీకరణ చేయడం జరుగుతుందని, ప్రతి దశలో పనులు పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుదని అన్నారు.కార్యక్రమంలో తొలుత మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు ప్రజాపాలన ముఖ్య ఉద్దేశ్యం,ఆరు గ్యారెంటీలపై ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు.ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో తహశీలుదారు గీతారెడ్డి, ఎంపిపి అమరావతి,జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఖలీల్, సర్పంచ్ వరలక్ష్మి, ఎంపిటిసి సుశీల,వార్డు మెంబర్లు,ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# విప్లవోద్యమ మహానేత కట్టనర్సింహారెడ్డికి ఘన నివాళి



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 05:సుదీర్ఘ కాలం విప్లవోద్యమంలో పనిచేసి,ప్రజాదరణ పొందిన విప్లవ యోధుడు,టంగుటూరు మాజీ సర్పంచ్ అమరుడు కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి (కట్ట నర్సన్న)35వ వర్ధంతిని ఆలేరు పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి బెజాడి కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి రైతు కూలీ సంఘం నాయకుడిగా ఎన్నో ప్రజా పోరాటాల్లో ప్రజల్ని కూడగట్టాడని, ప్రజా ప్రతినిధిగా గ్రామప్రజల అవసరాలు తీర్చడమే కాకుండా,అణచివేతకి గురయ్యే జనాలకి అండగా నిలబడి ఎదురుతిరగడం నేర్పాడని,వ్యవసాయక విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాడాడని, కట్ట నర్సన్న ప్రజా పోరాటాల్ని చూసి సహించని పీపుల్స్ వార్ గుండాలు కిరాతకంగా నర్సన్నని హత్య చేశారని, భౌతికంగా హత్య చేసినా తన ఆశయాలను,సిద్ధాంతాలను ఏమీ చేయలేకపోయారు, కట్ట నర్సన్న ఇచ్చిన స్ఫూర్తితో విప్లవోద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా కుమార్ అన్నారు.దేశంలో మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ పార్టీ నేడు పాలనను పక్కన పెట్టి రాముడి గుడి పేరుతో 2024 ఓట్లకు ప్రణాళికలు రచిస్తుందని , దేవుణ్ణి రాజకీయాల్లోకి లాగి ఓట్లు అడగడం నీచమైన చర్య అని అలాంటి రాజకీయాలకు ప్రజలు బుద్ధి చెప్పాలని,అదే విదంగా 6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వారి హామీలను నెరవేర్చుతూ 7వ గ్యారంటీ అయిన ప్రజాస్వామిక తెలంగాణని నిర్మించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్. జిల్లా కార్యదర్శి చిరబోయిన రాజయ్య, ఐ.ఎఫ్.టీ.యూ. జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, న్యూ డెమోక్రసీ ఆలేరు సబ్ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి కుమార్, తమ్ముడి అంజయ్య,వంగాల నర్సింహారెడ్డి, కొంగరి సాయి రాం, కుర్రి సత్యనారాయణ, తమ్ముడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలి...





**జిల్లా కలెక్టరర్ హనుమంతు కే.జెండగే**

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 05:** ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే డాటా ఎంట్రీ సిబ్బందికి సూచించారు. శుక్రవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో ప్రజాపాలన దరఖాస్తులను ఆన్లైన్ నమోదు చేసేందుకు డేటా ఎంట్రీ సిబ్బందికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్స్ ద్వారా అభయ హస్తం క్రింద మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై ఆన్లైన్ నమోదు చేసే విధానంపై రిపోర్స్ పర్సన్స్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టరు మాట్లాడుతూ..ప్రజలు దరఖాస్తులో పేర్కొన్న ప్రకారం మాత్రమే వివరాలను ఆన్లైన్ నమోదు చేయాలని,నమోదు అనంతరం ప్రివ్యూ చూశాక సబ్మిట్ చేయాలని, అనంతరం వచ్చిన నెంబరును సంబంధిత దరఖాస్తుపై తప్పనిసరిగా వ్రాయాలని సూచించారు. డాటా ఎంట్రీ చేసిన తరువాత మీకిచ్చిన దరఖాస్తులను తిరిగి జాగ్రత్తగా సంబంధిత సూపర్వైజర్లకు అందచేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, జిల్లా పంచాయితీ అధికారి సునంద, శిక్షణా రోసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

# సేవకు ప్రతి రూపంగ నిలుస్తున్న నవ చైతన్య సేవా సంస్థ



**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** నవ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సేవా భావానికి ప్రతిరూపంగా నిలుస్తున్నాయని చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ ఎదుళ్ళ మురళీకృష్ణ అన్నారు.

శుక్రవారం స్థానిక 10 వ వార్డులో వితంతువులు, వృద్ధులు, నిరుపేదలకు చలి తీవ్రత దృష్ట్యా నవ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆయన రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ నవచైతన్య సేవా సంస్థ కార్యక్రమాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయన్నారు. పట్టణ పరిధిలోని గుడిపాడు రోడ్డు సమీపంలో గల చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ మురళి కృష్ణ ఆయన సోదరుడు ఎదుళ్ళ సురేష్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె నర్సింహారెడ్డి, తోట కిరణ్ లు తెలిపారు. గడచిన ఐదేళ్ల కాలంలో నవచైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమాలు తాము గమనిస్తున్నామని, వెలకట్టలేనన్ని సేవలు అందిస్తున్న నవచైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ ప్రముఖుల మన్ననలు పొందిందన్నారు. సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ మనస్సుకు హత్తుకునే సేవ కార్యక్రమాలు పారదర్శకంగా నిర్వహించడమే తమ సంస్థ అభిమతం అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ లు మాదిరాజు పుల్లారావు, గాదె నాగు, రాగం శ్రీను, గుడిపుడి సుధీర్, పాలకొల్లు శ్రీనివాసరావు, బొల్లిపోగు సురేష్, మైలమాల ఏషయ్య, దాది సందీప్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్టీసీ ఉద్యోగుల వనభోజనాల కార్యక్రమం

- ఆటపాటలతో ఉల్లాసంగా గడిపిన ఉద్యోగులు



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం, రీజినల్ మేనేజర్ సిహెచ్ వెంకన్న సూచన మేరకు డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సత్తుపల్లి డిపోలో శుక్రవారం ఆర్టీసీ ఉద్యోగులకు వనభోజనాల కార్యక్రమంలో భాగంగా ఆటలు, పాటలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు తెలంగాణలోని అన్ని ఆర్టీసీ డిపోలలో వనభోజనాల కార్యక్రమం యాజమాన్యం ఏర్పాటు చేసినది. దీనిలో భాగంగా శుక్రవారం సత్తుపల్లి డిపోలో 150 మంది ఉద్యోగులకు మొదటి విడతగా డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు బెలూన్ ఫిల్లింగ్, లెమన్ స్పూన్, కుర్చీ ఆట, పాటలు డాన్స్ పోటీలను నిర్వహించారు,. పురుషులకు కబడ్డీ, పరుగు పందాలు నిర్వహించి గెలుపొందిన వారికి మొదటి ద్వితీయ బహుమతులు అందజేశారు. సత్తుపల్లి డిపో ఉద్యోగులు ఎంతో ఉల్లాసంతో, ఉత్సాహంగా అధిక సంఖ్యలో మొదటి విడత వనభోజనాల కార్యక్రమానికి హాజరు కావడం సంతోషంగా ఉందని డిపో మేనేజర్ యు రాజలక్ష్మి తెలిపారు. మిగిలిన ఉద్యోగులకు ఆదివారం వనభోజనాల కార్యక్రమం ఉంటుందని ఆమె సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, ఎం ఎఫ్ సాహితి, డిపో ఏడీసీలు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న సత్తుపల్లి డిపో ఆర్టీసీ విజిలెన్స్ కానిస్టేబుల్ కే. నరేష్

**బస్సులో పోగొట్టుకున్న 50,000 రూపాయలు విలువచేసే మొబైల్ ను ప్రయాణికురాలికి అప్పగించిన వైనం**



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** సత్తుపల్లి డిపో ఆర్టీసీ బస్సులు ఓ ప్రయాణికురాలు పోగొట్టుకున్న 50 వేల రూపాయలు విలువ చేసే మొబైల్ ను తిరిగి ప్రయాణికురాలికి అప్పగించి నిజాయితీని చాటుకున్న సత్తుపల్లి డిపో విజిలెన్స్ కానిస్టేబుల్ కే నరేష్. గురువారం హైదరాబాదు నుండి సత్తుపల్లి కి ఏసి రాజధాని బస్సులో దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామానికి చెందిన పోల్కంపల్లి కవిత సత్తుపల్లి లో బస్సు దిగుతున్న సమయంలో తన మొబైల్ ను పోగొట్టుకున్నది. బస్సు గ్యారేజీ లోపలికి వచ్చు సమయంలో తనిఖీ చేసిన విజిలెన్స్ కానిస్టేబుల్ నరేష్ సీటు మీద వివో మొబైల్ ఉండటం గమనించి నాడు. ఒక గంట తర్వాత తను మొబైల్ పోగొట్టుకున్న విషయాన్ని గమనించిన సదరు ప్రాయానికురాలు తన మొబైల్ ఫోన్ చేయగా విజిలెన్స్ కానిస్టేబుల్ నరేష్ ఫోను తీసి తన వద్దనే ఫోన్ ఉన్నదని, టికెట్ తో సహా తగిన ఆధారాలతో వచ్చి తీసుకోవాలని కోరగా ఆమె తమ్ముడు మరియు కొంతమంది బంధువులు వచ్చి సత్తుపల్లి డిపో ఏడీసీలు పివి రావు, జి బాలస్వామి సమక్షంలో 50 వేల రూపాయల విలువ చేసే మొబైల్ ను నరేష్ అప్పగించినారు. పోగొట్టుకున్న మొబైల్ తిరిగి దక్కదనుకున్న ఆమె విజిలెన్స్ కానిస్టేబుల్ నరేష్ అప్పగించడంతో ఆర్టీసీ యాజమాన్యానికి, సత్తుపల్లి డిపో మేనేజర్ కి, ఆర్టీసీ విజిలెన్స్ కానిస్టేబుల్ కే.నరేష్ కు ధన్యవాదాలు తెలిపారు.

# మేము పాలకులం కాదు - మీ సేవకులం

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ దయానంద్ విజయకుమార్





**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** సత్తుపల్లి మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దంపతులు కలిసి ప్రభుత్వ నిధులు సుమారు 46లక్షలు రూపాయి లతో సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు నిర్వహించినారు.

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ రేజర్ల గ్రామ ప్రజలు మమ్మల్ని ఎమ్మెల్యే గెలిపించే దానిలో మీ గ్రామంలో మాకు మంచి మెజార్టీ ఇచ్చారు అని రేజర్ల గ్రామ ప్రజలకు మా ధన్యవాదాలు అని చెప్పి మేము మాట ఇచ్చిన ప్రకారం రేజర్ల గ్రామాన్ని మోడ్రన్ విలేజ్ చేస్తాం, రాబొయ్యే రోజుల్లో మరెన్నో అభివృద్ధి పనులు చేస్తాం,ప్రతి ఒక్కరు మన పార్టీ కోసం కష్ట పడిన ప్రతి ఒక్కరినీ మేము గుర్తు పెట్టుకుంటాం మీకు ఏ అవసరం వచ్చిన మా ఇంటి తలుపులు 24గంటలకు తెరిచే ఉంటాయి అని మేము పాలకులం కాదు మీసేవకులం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ,గ్రామ సర్పంచ్ జక్కుల ప్రభాకరరావు ,వైస్ సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బారెడ్డి ,ఎంపీపీ దొడ్డా హైమావతి ,మండల కాంగ్రెస్ నాయుకులు,కార్యకర్తలు, గ్రామ నాయకులు,ప్రభుత్వ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకు అభయ హస్తం గ్యారెంటీలను చేరవేస్తాం.......

**తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్........**



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 05:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన అభయ హస్తం గ్యారెంటీలను ప్రతి గడపకు చేర్చలనే లక్ష్యంతో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఈ ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమం నిర్వహిస్తున్నరని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు శుక్రవారం నాడు తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు.ముందుగా అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రజల వద్ద నుండి దరఖాస్తులను సేకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేని ఫేస్టోలో ఇచ్చిన హామీల మేరకు రెండు పత కాలను ప్రమాణ స్వీకారం చేసిన రోజే ప్రకటించడం జరిగిందని మిగతా పథకాలను కూడా వంద రోజుల్లో అమలు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దేశ్యా నాయక్, స్థానిక ఎంపిటిసి సభ్యులు గిద్దె కరుణాకర్,ఉప సర్పంచ్ గొప్ప సిద్ధారెడ్డి, పంచాయితీ సెక్రటరీ నర్సింలు, కారో బార్ ఎరుకల స్వామి గౌడ్, వార్డు సభ్యులు జెరిపోతుల చంద్రయ్య, కో ఆప్షన్ మెంబర్ దేవరుప్పుల బాలయ్య,నాయకులు బీరకాయల అనీల్ కుమార్ గొప్ప లింగా రెడ్డి,దానబోయిన మల్లేశం,దేవరుప్పుల ఐలయ్య,ధ్యానబోయిన వెంకటేశం, జేరిపోతుల కరుణాకర్, పాల బాల్ శెట్టి గౌడ్,గొప్ప మోహన్ రెడ్డి,ఎద్దు వీర స్వామి,జేరి పోతుల మాతయ్య,పిట్టల జయరాములు,తదితరులు పాల్గొన్నారు

# వ్యాపారంలో పోటీ స్నేహపూర్వకంగా సాగాలి.

- ఖ్యాతిగడించిన రాంరాజ్ సంస్థ.
- కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 05,** ఏజెన్సీ ప్రాంతాలకు కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో కార్పొరేట్ స్థాయి వ్యాపార సంస్థలు స్థాపించడం అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనిలో నూతనంగా ఏర్పాటు చేసిన రాంరాజ్ కాటన్ షాపింగ్ మాలును శుక్రవారం కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. వ్యాపారుల మధ్య పోటీ స్నేహ పూర్వకంగా ఉండాలన్నారు. సరైన రీతిలో వ్యాపారాలు నిర్వహించి వినియోగ దారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. కార్పొరేట్ స్థాయిలోని వ్యాపారాలను స్వాగతిస్తున్నామని, వ్యాపారాభివృద్ధితోనే ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని, పట్టణ, పరిసర ప్రాంతాలు అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. రాంరాజ్ సంస్థ ప్రపంచ ప్రఖ్యాతిగడించిన సంస్థ అని, ఈ సంస్థను కొత్తగూడెంలో నెలకొల్పడం అభినంద నీయమని అన్నారు. మాల్ ప్రారంభం సందర్భంగా కూనంనేనిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, నాయకులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు వాసిరెడ్డి మురళి, గనిగళ్ల వీరాస్వామి, బానోత్ గోవిందు, యాంద్ర మహేష్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయి సమాచారం తెలిసే విధంగా చార్టులు ఏర్పాటు.

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్.**

**సి కే న్యూస్ ,జనవరి 05,**

ఐటీడీఏ కార్యాలయానికి కొత్తగా వచ్చే గిరిజన ప్రజలకు మరియు ఇతర ప్రజా ప్రతినిధులకు కార్యాలయంలో ఎన్ని శాఖలు ఉన్నవి, ఎక్కడెక్కడ ఉన్నవి పూర్తిస్థాయి సమాచారం తెలిసే విధంగా చార్టులు ఏర్పాటు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

శుక్రవారం నాడు ఐటీడీఏ కార్యాలయంలోని నూతనంగా నిర్మించిన సమావేశ మందిరమును మొదలుకొని రెండో అంతస్తు లోని విభాగాలను కింది విభాగాలను పూర్తి స్థాయిలో తిరిగి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల కుటుంబాలను ఆర్థిక అభివృద్ధి దిశగా తీసుకొని వెళ్లడానికి సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలను నెలకొల్పడం జరిగిందని అన్నారు. కార్యాలయానికి వచ్చే గిరిజనులకు వారికి అవసరమైన శాఖ ఎక్కడ ఉన్నది, తెలుసుకోవాలంటే శాఖల వారీగా ఇంగ్లీష్ ఆల్ఫాబెట్ ప్రకారము మరియు సీరియల్ నెంబర్ ప్రకారము మార్కింగ్లు ఏర్పాటు చేయాలని, దానికి సంబంధించిన బోర్డు కార్యాలయం ఎదురుగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. అలాగే ఆ కార్యాలయం శాఖలకు వెళ్లడానికి బాణాల గుర్తులు వేయించాలని ప్రతి కార్యాలయం గదులు శుభ్రంగా ఉంచుకోవాలని, పనికిరాని సామానులు ఏమైనా ఉంటే పది రోజులలో పూర్తిస్థాయిలో తొలగించాలని, ప్రతి కార్యాలయం గదులు చూపరులకు కనువిందు చేసేలా అందంగా తీర్చిదిద్దాలని ఆయన అధికారుల కు ఆదేశించారు. ప్రతి కార్యాలయానికి సంబంధించిన నంబర్లు ఇంగ్లీష్ ఆల్ఫాబెట్స్ ఈరోజే ప్రతి శాఖకు వేయించాలని డి ఈ హరీష్ కు ఆదేశించారు.

ఐటీడీఏ కార్యాలయం పైన కన్స్ట్రక్షన్ అవుతున్న హాలును త్వరగా పూర్తిచేసి ఏదైనా కార్యాలయం లోని విభాగాల కొరకు ఉపయోగించుకోవడానికి వీలు కుదురుతుందని అందుకు త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని ఈఈకు ఆదేశించారు. పనికిరాని స్క్రాప్ 10 రోజులలో పూర్తిస్థాయిలో తొలగించే విధంగా సంబంధిత అధికారులు వారి వారి విభాగాలలో పనికి వచ్చే ఫైల్స్ అన్ని ఒకవైపు ,పనికి రానివన్నీ జాబితా



తయారుచేసి త్వరగా తీసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ఓ సురేష్ బాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ ,ఏడి అగ్రికల్చర్ భాస్కర్ ,హెచ్ఎన్టిసి అశోక్ కుమార్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, టీఏ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుండాల ఎంపీటీసీ.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 05,** ఎటపాక మండలం గుండాల కాలనీలో సర్పంచ్ గుండి సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి హాజరైనారు. గుండాల ఎంపిటిసి మాట్లాడుతూ,ఈ గ్రామ సభ లో బాలల గ్రామసభ, నీ ఉద్దేశించి మాట్లాడుతూ, బాలల యొక్క శారీరక మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం, మరియు విద్యాపరంగా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి, ప్రభుత్వం అమలు చేస్తున్నటు వంటి సంక్షేమ కార్యక్రమాల గురించి తెలిపారు. మహిళా గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి, వారిని ఆర్థికంగా ఏ విధంగా మన ప్రభుత్వ పథకాల ద్వారా, ఏ విధంగా లబ్ధి చేకూరింది అనే విషయాన్ని తెలియ పరిచారు ఆర్థిక స్వాలంబన దిశగా, మహిళలను అగ్ర భాగాన నిలుపుతూ, మహిళలకు పెద్ద తాంబూలాన్ని వేసి, ఆసరా కానివ్వండి, చేయూత కానివ్వండి, అమ్మ ఒడి కానివ్వండి, అంతేకాకుండా ఈరోజు 30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు కానివ్వండి, స్థానిక సంస్థల కోటాలో కూడా 50% పదవులను కట్టబెట్టి నటువంటి ఘనత మన ముఖ్యమంత్రి గారిది అని తెలియజేసినారు. తర్వాత జరిగిన జనరల్ గ్రామ సభలో జమ ఖర్చులకు సంబంధించి నటువంటి లెక్కలను సెక్రటరీ వెంకటేశ్వరరావు ప్రజలకు తలిపారు. ప్రజలకు ఉన్న సమస్యలను గ్రామ సభ ద్వారా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి, సర్పంచ్ గుండి సీతా లక్ష్మి, ఉప సర్పంచ్ తోట శశి కుమార్, సచివాలయ కన్వీనర్లు, ఎర్ర గొల్ల నరసింహారావు, కాకాని సురేష్, ముత్తిపోయిన రాము, వార్డు మెంబర్ రేగలగడ్డ వీరమ్మ, పెరపల్లి స్కూల్ హెడ్మాస్టర్, టీచర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ వ్యవస్థ, స్కూల్ విద్యార్థులు, మహిళలు, డ్వాక్రా సభ్యులు డ్వాక్రా లీడర్లు, మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా పథకాలు అమలు చేస్తాం.....ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 05:** అధికారులే ప్రజల వద్దకు వచ్చి పాలన అందిస్తున్నారని బీర్ల ఐలయ్య అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో,మండలంలోని సీతారాంపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యుడు బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.అభయాహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజల నుండి పలు దరఖాస్తులను స్వీకరించి అట్టఅడుగువారికి లబ్ధి చేకూరే విధంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను చేరవేసే కార్యక్రమం గొప్పదని, ఈరోజు ప్రభుత్వమే మీదగ్గరకు వచ్చిందని, అధికారులు వచ్చారని,మీరు కోరిన పథకాలపై దరఖాస్తులు స్వీకరిస్తారని,దళారుల ప్రమేయం లేకుండా ఎలాంటి ఇబ్బందులు, సందేహాలు లేకుండా పారదర్శకంగా పథకాలను మీకందించడం జరుగుతుందని తెలిపారు.అట్టడుగు, బడుగు బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం అభయ హస్థం ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి సంతకమే దీనిపై చేశారని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందేలా అందరం కృషి చేద్దామని తెలిపారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయ భాగస్వామ్యంతో ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు పొందేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ తాండ్ర అమరావతి,సర్పంచులు చిందం వరలక్ష్మి,మలిపెద్దిమాధావి,జడ్పీ కో ఆప్షన్ ఖలీల్,ఎంపిటిసిలు కుంచాల సుశీల,అనిత రవికుమార్,పీఎస్ సీఎస్ చైర్మన్ లింగాల భిక్షం,మండల కోఆప్షన్ షాబుద్దీన్, జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి,మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు తాసిల్దార్ జలజ కుమారి,ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జటప్రోలు సంస్థాన ఆలయాలను దర్శించుకున్న అదనపు కలెక్టర్ మౌర్య భరద్వాజ్





- నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ మౌర్య భరద్వాజ్
- జటప్రోలు గ్రామ సర్పంచ్ ఎస్కే ఖాజ

**సీ కే న్యూస్ ప్రతినిధి,పెంట్లవెల్లి:** పెంట్లవెల్లి మండలం జటప్రోలు సంస్థానమైనా గ్రామానికి శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కు నూతనంగా వచ్చినటువంటి అదనపు కలెక్టర్ మౌర్య భరద్వాజ్ రావడం జరిగింది అనంతరం ఆయన జటప్రోలు గ్రామం సంస్థానమైనందున పర్యాటక ప్రదేశం కాబట్టి ఆయన ఇతర పనులపై వచ్చి అలాగే గ్రామంలోని ఉన్న మదన గోపాల స్వామి ఆలయాన్ని దర్శించుకొని అక్కడ ఉన్న శివాలయాలు సందర్శించి గ్రామం యొక్క ప్రత్యేకతలు వాటి వివరాలను గ్రామ సర్పంచ్ అయినా ఎస్కే ఖాజ ను అడిగి తెలుసుకోవడం జరిగింది అలాగే పర్యటక ప్రదేశంగా ఉన్న గ్రామాన్ని అద్భుతంగా తీర్చిదిద్దే పనులు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తయ్యేలా చూస్తామని ఆయన అన్నారు అలాగే గ్రామ సర్పంచ్ ఎస్కే ఖాజ కూడా ఆయన ప్రశ్నలకు బదులిస్తూ గ్రామంలో ఉన్న పలు అంశాలపై కాసేపు చర్చించుకోవడం జరిగింది అలాగే గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ జటప్రోలు గ్రామంలో పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని మా గ్రామాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలని ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామంలోని వార్డు మెంబర్లు బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు

# కర్నల్ పల్లి ప్రజా పాలనలో పాల్గొన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్





**సీ కే న్యూస్ చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ జనవరి.05 :** చేగుంట మండలంలోని కర్నంపల్లి, కసన్ పల్లి గ్రామంలోఈరోజు ప్రజాపాలన కార్యక్రమం లో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న గ్యారెంటీలను అర్హులైన వారు దర్కాస్తు చేకోవలని కోరారు ప్రజల వదకే ప్రజా పాలన అందించడం అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని.వారు చెప్పారు అధికారులు మి.గ్రామానికి రావడం సంతోషం అనారు . నాయకులు సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని విజవంతంగా నిర్వహించలని అని సందేశం ఇచ్చారు.... ఈ కార్యక్రమంలో మండల అధికారులు %ఎతీశీ ఎజూఇశీ% గ్రామ సర్పంచ్ .చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ జనరల్ సెక్రెటరీ మొజమిల్. రాంపూర్ సర్పంచ్ భాస్కర్ దుబ్బాక నియోజవర్గ యువజన నాయకుడు సాయి కుమార్ గౌడ్ మండల %హాదీజ% సెల్ అధ్యక్షుడు అన్నం ఆంజనేయులు %యా% సెల్ అధ్యక్షుడు ఫకీర్ నాయక్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్ నాయక్ యువజన నాయకుడు సంద్రు శ్రీకాంత్ మద్దూరి రాజు సేవాదళ్ నాయకుడు పుర్ర ఆగం సీనియర్ నాయకులు బల్ రెడ్డి రాంపూర్ మహేష్. కన్యరం సతీశ్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# లక్ష్య సాధనకు సమష్టిగా ముందుకెళ్దాం..

- ఈ ఆర్థిక సంవత్సరం 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించాలి.
- ఇక పై రోజుకు 2.24 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణా చేయాలి.
- రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి.
- సింగరేణి అన్ని విభాగాల జీఎం లతో సమీక్షలో నూతన సీఎండీ ఎన్.బలరామ్ దిశా నిర్దేశం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 05,** సింగరేణి కాలరీస్ ఈ ఏడాది నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనలో ప్రతీ రోజూ విలువైనదేనని.. ఇందుకోసం ప్రతీ ఒక్కరూ అంకితభావం తో పనిచేయాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. దేశ ఇంధన అవసరాలు, రానున్న వేసవి కాలంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 21 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేందుకు వీలుగా రోజుకు 2.24 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని ఆదేశించారు. సింగరేణి కాలరీస్ ఛైర్మన్ మరియు ఎండీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలతో పాటు వివిధ విభాగాల జీఎం లు, ఉన్నతాధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఉత్పత్తిపై సమీక్ష చేయడంతోపాటు సంస్థ పురోభివృద్ధి పై దిశా నిర్దేశం చేశారు. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది మొదటి 9 నెలల కాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొన్నారు. గత ఏడాదితో పోల్చితే బొగ్గు ఉత్పత్తిలో 5.15 శాతం వృద్ధితో 49.66 మిలియన్ టన్నులు, రవాణాలో 8 శాతం వృద్ధి తో 51 మిలియన్ టన్నులు, ఓవర్ బర్డెన్ తొలగింపులో 6 శాతం వృద్ధితో 306.6 మిలియన్ క్యూబిక్ మీటర్ల మేరకు లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న మూడు నెలల్లోనూ సమష్టిగా లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ఒక జట్టుగా ముందుకు సాగాలని, ప్రతీ ఒక్కరి పనితీరును పరిశీలిస్తానన్నారు. అలాగే నూతన ప్రాజెక్టులను ప్రారంభించడం లో ఎదురవుతున్న అవాంతరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూ సేకరణ, ఇతర అనుమతుల పై ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు.

సింగరేణి సంస్థ ఒడిశాలోని నైనీలో చేపట్టిన బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తిని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేందుకు ఆ రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడతానని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఒడిశా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారని, త్వరలో ఆయన నేతృత్వంలో సింగరేణి ఉన్నతాధికారుల బృందం ఆ రాష్ట్రంలో పర్యటిస్తుందని వెల్లడించారు. పని సంస్కృతిని మరింత మెరుగు పరచాలి.. సింగరేణిని దేశంలోనే అగ్రస్థాయి కంపెనీగా నిలపడంలో ప్రతీ ఒక్క ఉద్యోగి, అధికారి తమవంతు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సి ఉంటుందని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. . సింగరేణి పని సంస్కృతిని మరింత పెంచేందుకు అందరూ కృషి చేయాలన్నారు. సృజనాత్మకంగా పనిచేసే ప్రతీ ఒక్కరి ప్రతిభను గుర్తిస్తామని పేర్కొన్నారు. నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచాలన్నారు. సింగరేణిలో అనుభవజ్ఞులైన జీఎం లు ఒకే సారిగా పెద్ద సంఖ్యలో రిటైర్ అవుతున్నారని, ఈ నేపథ్యంలో యువ అధికారులను ప్రోత్సహించి సంస్థ భవిష్యత్కు బలమైన పునాదులు వేయాలన్నారు.

సమీక్షా సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి. సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎన్.వి.కె. శ్రీనివాస్(ఆపరేషన్స్), జి.వెంకటేశ్వరరెడ్డి(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) జె.అల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేశ్, జీం(సీపీపీ) జక్కం రమేశ్, జీఎం(ఎంపీ) మల్లెల సుబ్బారావు, జీఎం(మార్కెటింగ్) జి.దేవేందర్, జీఎం(సివిల్) సూర్యనారాయణ, అన్ని ఏరియాల జీఎంలు, మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ,ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు.




# గుండాల మండలంలో ఆకస్మిక తనిఖీలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య....





**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి05:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను,అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆకస్మికంగా సందర్శించారు.విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకొని పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంన్నీ సందర్శించి అక్కడి పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు.హెల్త్ ఆఫీసర్ హైమవతి పలు సమస్యలను విప్ బీర్ల ఐలయ్యగారి దృష్టికి తీసుకోచ్చారు. సంబంధిత అధికారులతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీర్ల ఐలయ్య గారు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెవి ముక్కు గొంతు సమస్యలపై వైద్య పరీక్షలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 05,** లయన్స్ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో స్థానిక పట్టణం లోని జగదీష్ కాలనీ ప్రాథమికోన్నత పాఠశాల నందు పిల్లలకు చెవి ముక్కు గొంతు దంతములు పరిరక్షణ అవగాహన పై డాక్టర్లు చాలా యుగంధర్ సురేష్ కుమార్ మాట్లాడారు అనంతరం వైద్య పరీక్షలు జరిపి మందులు ఇచ్చారు ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి మాట్లాడుతూ చిన్నారులు విద్యా వైద్యంలో రాణించాలని పిల్లలను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం రాజా శ్రీనివాస్ ప్రోగ్రాం చైర్మన్ పరిమి సోమశేఖర్ కోశాధికారి జి భరత్ కుమార్ బిల్లిపెల్లి రంగారెడ్డి సునీల్ కాంత్ కోణాల జయరాజ్ తదితరులు పాల్గొన్నారు

# పేదలకు గ్యారెంటీ పథకాలు అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి.

- కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 05,** పండుగ వాతావరణంలో ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు జరుగుతున్నాయని, ఈ సభల్లో గ్యారెంటీ పథకాల కోసం దరఖాస్తు చేసుకుంటున్న ప్రజల నమ్మకానికి అనుగుణంగా పథకాలు అందజేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభల్లో భాగంగా శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని వివిధ మున్సిపల్ పంజాబ్ గడ్డ 8వ వార్డు, చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ గ్రామ పంచాయతీలో జరిగిన సభల్లో అయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందనే నమ్మకంతోనే ప్రజలు అధికారం అందించారని, ఆ నమ్మకానికి అనుగుణంగా ప్రజల నుంచి సేకరించిన దరఖాస్తులను త్వరితగతిన డేటాబేసులో పొందుపర్చి సర్వేను పూర్తి చేయాలనీ కోరారు. ఏ ఒక్క కుటుంబానికి అన్యాయం చేయవద్దని, ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించి పథకం అందేలా చొరవ తీసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసేవిధంగా అధికార యంత్రంగానికి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, గ్రామసభల ప్రత్యేక అధికారి సులోచన, ఎమ్మార్వో కృష్ణ, ఎంపిడివో సత్యనారాయణ, చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘు, సర్పంచ్ బానోత్ గోవిందు, 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య, ఈవో బాబురావు, సిఐ పెద్దన్నకుమార్, ఎస్సై ప్రవీణ్, గ్రామా పెద్దలు వాసిరెడ్డి మురళి, కృష్ణ, కాళిదాసు, కౌన్సిలర్లు ధర్మరాజు, భూక్యా శ్రీను, శ్రీనివాస్, యాంద్ర మహేష్, రంగారావు, పాటిమోహన్, దేవదాసు, హరినాథ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి క్యాలెండర్ సంస్థ ప్రగతికి ప్రతీక.

- జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 05,**నూతన సంవత్సర సందర్భంగా చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం, సూచనలు మేరకు సింగరేణియులందరి కి ప్రేరణ కలిగేలా, నూతనోత్సాహం కలిగించేలా, సింగరేణి యాజమాన్యం సంస్థ సాధిస్తున్న బహుముఖ ప్రగతికి సంక్షేమానికి సామాజిక సేవలకు ప్రతీకగా రూపొందించిన కొత్త క్యాలెండర్ ను ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ శుక్రవారం నాడు జిఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో ఎస్ఓ టు జిఎం వీసం కృష్ణయ్య, ఏరియా ఇంజినీర్ ఎం నర్సీ రెడ్డి , పిఓ పికేఓసి టి. లక్ష్మీపతి గౌడ్ , డిజిఎం (ఐఈడి) కే వెంకట్ రావు , డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరభద్రుడు , డిజిఎం (కేసిహెచ్పి) వి. మధన్ నాయక్ , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీ లెవెల్ క్రికెట్ మ్యాచ్ లను ప్రారంభించిన కొత్తగూడెం ఏరియా జిఎం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 05,** శుక్రవారంన రుద్రంపూర్ ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ నందు సింగరేణి ఎగ్జిక్యూటివ్ లకు కంపెనీ లెవెల్ క్రికెట్ మ్యాచ్ లను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు కన్వీనర్ మరియు జిఎం సేఫ్టీ కే.గురువయ్య ముఖ్య అతిథిగా వచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని ప్రతి ఒక్కరూ తప్పక శారీర శ్రమకు సమయం కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. గత 2017 నుండి సింగరేణి ఎగ్జిక్యూటివ్ లకు కంపెనీ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం కొత్తగూడెం ఏరియాలో ఈ క్రికెట్ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని అందుకోసమని తక్కువ టైంలో ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ ను ఇలా క్రికెట్ ఆటను ఆడుటకు వినియోగకరంగా ఉదయం నుండి డే అండ్ నైట్ ఫ్లగ్ లైట్ వెలుతులలో కూడా ఆడుటకు తయారుచేసిన సంబంధిత అధికారులను అభినందించారు. ఈ ఆటల పోటీలలో భాగంగా మూడు రీజియన్ లోని వారిని నాలుగు టీములుగా కేటాయించారు . కొత్తగూడెం మరియు మణుగూరు రెండు ఏరియాలను ఒక్క టీం మరియు కార్పొరేట్ %ఽ% ఇల్లందు ఒక్క టీంగా నిర్ణయించి క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించారు అందులో కార్పొరేట్, ఇల్లందు టీం గెలిపించారు. రెండవ మ్యాచ్ అర్జీ రీజన్ బెల్లంపల్లి రీజన్ వారికి జరుగుతుంది.

ఈ కార్యక్రమములో ఎస్ ఓ టు జి ఎం జివి. కోటిరెడ్డి, సూపర్ బజార్ ఎండి పి. సామ్యూల్ సుధాకర్, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ బి. శివ కేశవరావు, ఏజెంట్ బి రవీందర్ సీఎంఓఏఐ ప్రెసిడెంట్ పాలడుగు శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జెవిఆర్ఓసి వెంకటాచారి మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి రమేష్, నరసింహారావు కిష్టారం మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సజ్జనార్ గారూ...ఆలేరులో డీలక్స్ బస్సులను ఆపమనలే రా?

- ప్రయాణికులను బస్టాండ్ లలో వదిలేసి దాబాల దగ్గర అరగంటకు పైగా ఆపడం న్యాయమా!
- ఆర్టీసికి ఆదాయం దాబాల నుండే వస్తుందా - ఆర్.జనార్ధన్, పసూపునూరి వీరేశం అఖిలపక్ష నాయకులు








**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 05** :వరంగల్, హన్మకొండ ,తదితర డిపోలకు చెందిన డీలక్స్ బస్సులను వయా ఆలేరు బస్టాండ్ మీదుగా నడిపించాలని,వరంగల్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ లకు ఆలేరు అఖిల పక్ష నాయకులు,ప్రజలు ఎన్నో సార్లు కలిసి విన్నవించినప్పటికి ఉపయోగం లేకుండాపోయిందని ఆలేరు అఖిలపక్ష నాయకులు ఆర్.జనార్ధన్,పసుపునూరి వీరేశం లు ఆవేదన వ్యక్తం చేశారు.

వరంగల్ హన్మకొండ తదితర ఆర్టీసీ డిపోలకు సంబందించిన డీలక్స్ బస్సులను ఆలేరులో ఆపకుండా ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రయాణికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఆలేరు అఖిల పక్ష పార్టీలకు చెందిన ప్రతినిధుల బృందం ఎన్నో సార్లు వరంగల్ రీజియన్ పరిధిలోని మేనేజర్లకు ఆలేరులో డీలక్స్ బస్సులను ఆపాలని విన్నవించినప్పటికి ఎలాంటి స్పందన లేకుండా పోయిందని, ఆర్టీసీ అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు. ఉదయం నుండి రాత్రి వేళలలో ఆలేరు నుండి హైదరాబాద్,వరంగల్ హన్మకొండ తదితర ప్రాంతాలకు ప్రతి నిత్యం ప్రజలు,వ్యాపారులు ఇతర వర్గాల ప్రజలు అవసరాల నిమిత్తం అనేక మంది అనేక సార్లు ప్రయాణాలు చేస్తుంటారని, ఇలాంటి సమయంలో రాత్రి వేళల్లో ఆలేరుకు రావాలంటే డీలక్స్ బస్సులను ఆలేరు లోకల్ నుండి కాకుండా బైపాస్ నుండి తీసుకుపోవడంతో ప్రయాణికులు ఉన్నచోటనే ఏ ఫుట్ పాత్ మీదనో,బస్టాండ్ లల్లో రాత్రి వేళలో ఉండాల్సి వస్తుందని అన్నారు. అయినా ఆర్టీసీ అధికారులకు,ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లు కనీసం స్పందించకుండా ఏమాత్రం బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు.

చివరికి ఆర్టీసి ఎండీ సజ్జనార్ కు కూడా అనేక సందర్భాలలో అఖిలపక్షం,ప్రజలు చేసిన ఆందోళనల న్యూస్ పేపర్ ల వార్త కటింగ్ లను, రీజియన్ మేనేజర్ లను కలిసి ఇచ్చిన వినతి పత్రాలను పంపించడం జరిగిందని,అయినా ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు.

చుట్టం చూపు లాగా ఒకటి అర తప్ప డీలక్స్ బస్సులు ఆలేరు పట్టణానికి ఎంటర్ కాకుండానే బైపాస్ నుండి వెళ్లిపోతున్నాయని డ్రైవర్లు కండక్టర్లు వారి ఇష్టానుసారంగా ఆలేరు టౌనుకు దూరంగా దాబాల దగ్గరైతే అరగంటకు పైగానే పైగానే ఆపుకుంటున్నారని దీనిపై ఎవ్వరూ ఎలాంటి చర్యలూ తీసుకోలేదని మండిపడ్డారు.ఆలేరు బస్టాండులోకి రావడానికి మాత్రం వారికి సమయం చాలడం లేదని అన్నారు.

నామమాత్రంగా ఆలేరుకు వచ్చే డీలక్స్ బస్సుల వల్ల ఆలేరు నుండి హైదరాబాద్ వరంగల్ హన్మకొండ తదితర ప్రాంతాలకు పోయి వచ్చే ప్రయాణికులకు ఎలాంటి ఉపయోగం లేదని ఇబ్బందులు ఎదుర్కోవడం తప్ప మరేమీ కాదని అన్నారు. ఆలేరు అఖిల పక్ష పార్టీల బృందం అనేక సార్లు వరంగల్ రీజియన్ మేనేజర్లను కలిసి ఆలేరు లో డీలక్స్ బస్సులను ఆపాలని వినతిపత్రాలు ఇచ్చినపుడు తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెపుతున్నారే గానీ, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆరోపించారు. ఇలాగే ఆలేరులో డీలక్స్ బస్సులను ఆపకుండా బైపాస్ మీదుగా వెళ్ళినట్లైతే ఆర్టీసీ బస్సులను అడ్డుకోకునే స్థితిని కల్పించవద్దని,ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి,ఆలేరు లు డీలక్స్ బస్సులను ఆపాలని కోరారు.

# ఆరు గ్యారెంటీ లను తప్పకుండా అమలు చేస్తాం



- ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే ప్రభుత్వం
- ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి
- నెలలో 15 రోజులకు సొంత నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా
- పెంట్లవెల్లి గ్రామ సర్పంచ్ "సువర్ణ రామన్ గౌడ్"
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సీ కే న్యూస్ ప్రతినిధి , పెంట్లవెల్లి:**కొల్లాపూర్ నియోజకవర్గం లోని పెంట్లవెల్లి మండల కేంద్రంలో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సువర్ణ రామన్ గౌడ్ మరియు మండల ఎమ్మార్వో ఎంపీడీవో అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు అనంతరం గ్రామ సర్పంచ్ సువర్ణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని ప్రజలకు అన్నివేళలా వెంట ఉండి పనులు చేయిస్తానని మంత్రి జూపల్లి తో కొట్లాడి మరి పనులు చేయిస్తానని మండల గ్రామ ప్రజలకు ఆమె సందర్భంగా తెలియజేశారు అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాల ప్రయోజనాలను ప్రజలకు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు ప్రధానమైన స్కీములు అమలు చేశామని, మిగతా వాటిని కూడా అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు అలాగే ప్రతీ నెలలో 15 రోజుల పాటు కొల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రతీ ఇంటికి తిరుగుతూ ప్రతి ఒక్కరినీ కలిసి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని ఈ సందర్భంగా మంత్రి హామీనిచ్చారు సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన చెప్పారు. నిజాయితీ, నిబద్ధతో పని చేసి ప్రజల మనసు గెలుచుకుంటానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ సువర్ణ గౌడ్ మండల ఇతర ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నూతన బస్ ను ప్రారంభించిన మంత్రి జూపల్లి

- ప్రజల సౌకర్యార్థం కొరకే అదనపు బస్ ల ఏర్పాటు
- త్వరలోనే అన్ని గ్రామాలకు రవాణా సదుపాయం కల్పిస్తాం
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్ :**కొల్లాపూర్ బస్ డిపో కు నూతనంగా మంజూరు అయిన ఎక్స్ ప్రెస్ ఆర్టిసి బస్ ను కొల్లాపూర్ బస్ స్టాప్ లో శుక్రవారం రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు అనంతరం సామాన్య ప్రజలతో కలిసి కొల్లాపూర్ బస్ స్టాప్ నుంచి సింగోటం లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం వరకు ఆర్టిసి బస్ లో ప్రయాణించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# సింగోటం శ్రీ లక్ష్మినర్సింహా స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై అధికారులతో మంత్రి జూపల్లి సమీక్ష




- సింగోటం బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహించాలి
- భక్తులకు అన్ని విధాల మౌలిక వసతులు కల్పించాలి
- రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:**కొల్లాపూర్ మండలం సింగోటం శ్రీలక్ష్మినర్సింహా స్వామి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. జనవరి 15 నుంచి జరగనున్న సింగోటం శ్రీలక్ష్మినర్సింహా స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనుల గురించి అడిగి ఆయన తెలుసుకున్నారు స్వామివారి దగ్గర పుష్కరిణి, పారిశుద్ధ్యం, పార్కింగ్, లైటింగ్, నీటి సరఫరా, రవాణా సదుపాయాలు కల్పించాలన్నారు అనంతరం ఆలయ క్యాలెండర్ ను మంత్రి ఆవిష్కరించారు అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులు ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని చేపట్టాలని మంత్రి జూపల్లి వారికి తగిన సూచనలు ఇచ్చారు

**శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల వివరాలు**

ఈ నెల 15 నుంచి శ్రీ లక్ష్మినర్సింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 16న అభిషేకం మహోత్సవం,బ్రహ్మోత్సవ సంకల్పం, గణపతి పుణ్య హావచనం, అఖండ స్థాపన, నవగ్రహ వాస్తు ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్ట పానాధి కార్యక్రమాలు కొనసాగనున్నాయి. 17వ తేదీన బ్రహ్మోత్సవం, సింహ వాహన సేవ, 18న బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన బ్రహ్మోత్సవం తేరు, రథోత్సవం, 19న అమ్మవారి అభిషేక ఉత్సవం, రాత్రి 7 గంటలకు స్వామివారి పుష్కరిణిలో తెప్పోత్సవం, 20న ప్రత్యేక శేష వాహన సేవ, 21న హంస వాహన సేవ కార్యక్రమాలను నిర్వహించనున్నారు

# ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య గారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంను స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 250 కుటుంబాలు వైఎస్ఆర్ సిపీ వివిధ పార్టీల నుండి టీడీపీలో చేరిక.

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 05,** రంపచోడవరం నియోజకవర్గం,ఎటపాక మండలం, రామగోపాలపురం, లక్ష్మీపురం పంచాయతీలలో బసవాగు, పాలమడుగు, లింగాలపల్లి, బూరువాయి తండా, లక్ష్మీపురం గ్రామాలలో మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు మరియు క్ల స్టర్ ఇంచార్జి మాచినేని రాజేష్ ఫనితి భూపతి రావు కణితి మధు ఉండేటి రమేష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి మరియు వివిధ పార్టీల నుండి 250 కుటుంబాలు టిడిపిలో చెరారు. కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంఛార్జి వంతల రాజేశ్వరి . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుట్టి రమేష్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, అరకు పార్లమెంట్ నాయకులు మువ్వా శ్రీనివాస్,వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర రావు, రాష్ట్ర ఐటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ తోకల సత్తిబాబు,జనసేన మండలాధ్యక్షులు సతీష్,క్లస్టర్ ఇంచార్జి మాచినేని రాజేష్, అరకు పార్లమెంట్ రైతు నాయకులు కనూరీ బుల్లయ్య, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు సూడే మధు,పాయం రామారావు, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ వేపూరి వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు దండమూడి రాంబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు సున్నం వెంకటరమణ,కంటే నందు, యూనిట్ ఇన్చార్జి పాటి చలపతిరావు, మాజీ జెడ్పిటిసి గొడేటి రవికుమార్, యూనిట్ ఇన్చార్జి బాచినేని మల్లేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు చంద్ర రఘు, ఐ టి డి పి చాంపియన్ బాచినేని శ్రీకాంత్,మాజీ సర్పంచ్ ధర్మానాయక్,ఎంపీటీసీ పెనుబల్లి కృష్ణకుమారి, సర్పంచ్ కోర్సా భద్రమ్మ,మాజీ ఎంపీపీ పండా రమాదేవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సబ్బినేని వేణు, గుర్రం నిశాంత్, వార్డ్ మెంబర్ మాణికల వీరస్వామి, మోద్దుజి శ్రీధర్, బూత్ ఇంఛార్జి పుణికిపాటి శ్రావంతి , గ్రామ కమిటీ అధ్యక్షులు సవలం ముత్తయ్య, యూనిట్ ఇన్చార్జీలు కుంజము బాపన్న దొర,మడకం బాపన్న దొర,టీడీపీ సీనియర్ నాయకులు కొమరం బాబీ, కోసు నాగన్న దొర,లింగాలపల్లి కమలాకర్, పాలమడుగు మీడియం సురేష్, టిడిపి, జనసేన సైనికులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ దైనందిని, కాలమానిని ఆవిష్కరణ.



**కూసుమంచి(జనవరి.05):(సి కె న్యూస్)** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ 2024 సంవత్సర దైనందిని, కాలమానిని ఈరోజు స్థానిక మండల వనరుల కేంద్రం ముందు మండల విద్యాశాఖాధికారి శ్రీ బాణాల రామాచారి గారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో విద్యారంగ%శీ% అభివృద్ధికి ప్రతి ఒక ఉపాధ్యాయులు పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఉమాదేవి గారు మాట్లాడుతూ ఫిబ్రవరి-11,12 తారిఖులలో ఖమ్మంలో జరిగే రాష్ట్ర విద్యా,వైజ్ఞానిక మహా సభలను మండలం నుండి ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లయ్య,రాంకోటి, మండల అధ్యక్షాకార్యదర్శులు దేవేందర్,శంకర్ నాయకులు భాస్కర్, నరసింహారావు, యాకయ్య, భద్రు,బాబురావు,స్వరూప,ఉపేందర్,లక్ష్మయ్య, సతీష్ రాజు,వీరన్న,వెంకన్న,కోటేశ్వరరావు,నాగశిరోమని,భాగ్యలక్ష్మి,సుజాత,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రేసులో రామ్మూర్తి నాయక్

- త్యాగం ఫలించేనా?



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**రామ్మూర్తి నాయక్ కు ఎమ్మెల్సీ దక్కనుందా..!లేక కార్పోరేషన్ దక్కనుందా..! కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఎమ్మెల్యే అయ్యే అవకాశాన్ని వదులుకున్న ధరావత్ రామ్మూర్తి నాయక్.

పార్టీ నే నమ్ముకున్న రామ్మూర్తి నాయక్ కు ఎమ్మెల్సీ దక్కనుందా..! కార్పోరేషన్ దక్కనుందా..!

ఇన్నేళ్లు పార్టీ బలోపేతం కొరకు కృషి చేసిన రామ్మూర్తి నాయక్ కు తగిన ప్రతిఫలం దక్కనుందా..!

అందరూ పార్టీ ఫిరాయించిన, తను మాత్రం పార్టీ నే నమ్ముకుని పార్టీ గెలుపు కొరకు కృషి చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందిన రామ్మూర్తి నాయక్.

వైరా, ఖమ్మం, పాలేరులో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేసి తన ఉనికిని చాటుకున్న ధరావత్ రామ్మూర్తి నాయక్.

# గాయపడ్డ గీతా కార్మికున్ని పరామర్శించిన వీరస్వామిగౌడ్



**సి కే జమ్మికుంట ప్రతినిధి జనవరి 05:**కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన గీతా కార్మికుడు ముంజాల తిరుపతి గౌడ్ (56)గత నెల 27 తేదీన ప్రమాద శావత్తు తాటి చెట్టు పై నుండి పడి తీవ్రగాయల పాలై ఎడమ కాలు విరిగి మంచానికే పరిమితం అయ్యాడు.ఈ రోజు తిరుపతి గౌడ్ ను సర్వాయిపాపన్న మోకుదెబ్బ(గౌడ సంఘము)రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ స్థానిక గౌడ సంఘము అధ్యక్షులు సిరిసెటి ఓదెలుగౌడ్ తో కలిసి పరామర్శించారు.ప్రభుత్వ పరంగా రావాల్సిన ఎక్సగ్రేషియా విషయం పై ఆబ్కారీ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటానని మనో ధైర్యాన్ని అందించారు.ఈ సందర్భముగా స్థానిక గౌడ సంఘము నాయకులతో కలిసి మాట్లాడుతు గత ప్రభుత్వం గీతా కార్మికులకు జి.ఓ నంబర్ 164 తీసుకువచ్చి గీతా కార్మికుల వయస్సు చెట్టు మిదికెల్లి పడి ప్రమాదానికి గురైన చనిపోయిన ఆధార్ కార్డ్ ప్రకారం 65 ఏళ్ళ లోపు ఉండాలని నిబంధన పెట్టిందని అలాగే మెడికల్ బోర్డ్ నిబంధన ప్రకారం ముగ్గురు డాక్టర్ల సదరం సర్టిఫికెట్ తీసుకు రావాలని గీతా కార్మికులను నానా ఇబ్బందులకు గత కేసీఆర్ ప్రభుత్వం గురిచేసిందని ఎన్నోసార్లు కలిసి ఆబ్కారీ శాఖ మంత్రివర్యులు మరియు ప్రభుత్వ అధికారులకు వినతిపత్రాలు అందించిన కూడా ఫలితం లేకుండా చెత్తకుప్పలో వేసి గీతా కార్మికులను పట్టించుకోలేదని అన్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజల మనోభావాలకు అనుగుణంగా పరిపాలించాలని వీరస్వామిగౌడ్ అన్నారు.కొత్తగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన అందించాలని అన్నారు.కొత్త గా ఏర్పడ్డ ప్రభుత్వం గీతా కార్మికులకు జి.%శీ%.నంబర్ 164 ఎత్తి వేసి వయస్సు నిబంధన ఎత్తి వేసి మెడికల్ బోర్డ్ నిబంధన సవరించి గత కాంగ్రెస్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఉన్న విదంగా మెడికల్ బోర్డ్ నిబంధన సవరించాలని వీరస్వామిగౌడ్ డిమాండ్ చేశారు.త్వరలో ఈ విషయం పై ఆబ్కారీ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావుని అలాగే బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారిని కలిసి వినతిపత్రం ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకుపోయి తక్షణమే పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని వీరస్వామిగౌడ్ తెలిపారు.అలాగే బీసీ సంక్షేమశాఖ నుండి గీతా కార్మికులకు తక్షణ సహాయం కింద గీతా కార్పొరేషన్ ద్వారా వచ్చే 15 వేల రూపాయలు చనిపోతే 25 వేల రూపాయలు ఈ మధ్య రావటం లేదని చాలా ఆలస్యం అవుతుందని ఈ విషయం పై కూడా బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి బుర్ర వెంకటేశం ఐఏఎస్ గారిని కూడా మా సంఘము రాష్ట కమిటీ ఆధ్వర్యంలో కలిసి పరిస్థితులు వివరించనున్నట్టు రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ స్థానిక గౌడ సంఘము నాయకులకు గీతా కార్మికులకు తెలియజేశారు.

# జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ అంచెలంచెలుగా ఎదగాలి

- చారిటబుల్ ట్రస్టు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జారె
- ఎప్పటికీ తన సహకారం ఉంటుందని హామీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (సి కె న్యూస్) జనవరి 05** అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన పాస్టర్ కుంజ రామకృష్ణ దంపతులు వారి కుమార్తె జాయ్ జ్ఞాపకార్థం ఒక చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేసుకున్నారు. ఈ ట్రస్టు ప్రారంభోత్సవం చేయాలని పాస్టర్ కుంజ రామకృష్ణ దంపతులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణను ఆహ్వానించడానికి వెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే జారె వెంటనే పదివేల రూపాయలు అందించారు. ఈరోజు ట్రస్టు ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే పాస్టర్ కుంజ రామకృష్ణ దంపతులకు అభినందనలు తెలియజేశారు. తమ కుమార్తె తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయినా ఆ బాధను దిగమింగుకుని సమాజానికి తమ వంతు సేవ చేయడానికి ట్రస్టును ఏర్పాటు చేసుకోవడం చాలా ఆనందం కలిగించిందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యే కాక మునుపే రామకృష్ణ దంపతులను కలిశానని జాయ్ మరణ వార్త విని వారిని పరామర్శించడానికి వెళ్ళినప్పుడు ట్రస్టు ప్రారంభించాలని వారితో చెప్పానని గత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పోయిన సంవత్సరం తాను చెప్పిన మాట ఈ సంవత్సరం తాను ఎమ్మెల్యే అయిన తర్వాత నెరవేరడం మరింత ఆనందంగా ఉందని అన్నారు. జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ భవిష్యత్తులో ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేపట్టాలని అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని తొమ్మిది పదవ తరగతుల పిల్లలకు పెన్నులు పరీక్ష పాడ్లు ఇంగ్లీష్ తెలుగు నిఘంటువులు స్పోకెన్ ఇంగ్లీష్ మరియు స్పోకెన్ హిందీ పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పిల్లలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె క్రైస్తవ గీతాన్ని ఆలపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఎమ్మెల్యే రాగయుక్తంగా పాడుతుండగా అక్కడున్న పాస్టర్లు అందరూ ఏకీభవించడంతో ప్రారంభోత్సవం కార్యక్రమం కాస్తా భారీ బహిరంగ సభను తలపించింది. ఆద్యంతం ఉల్లాసభరితంగా సాగిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక సర్పంచ్ ఎంపిటిసి సిడిపిఓ నిర్మల జ్యోతి మరియు పాస్టర్లు పాల్గొన్నారు.

# బాలానగర్ X రోడ్ లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటోను మరియు బైకు ను ఢీ కొట్టిన డీసీఎం
- అతివేగమే ముఖ్య కారణం
- అక్కడికక్కడే ఆరు మంది మృతి
- శుక్రవారం వారాంత సంత కాబట్టి భారీగా ట్రాఫిక్ జామ్
- డిసిఎం కు నిప్పు పెట్టిన ఆందోళనకారుల



**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 5 :( సి కే న్యూస్)**మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో ఆటోను మరియు బైకును డీసీఎం అతివేగంగా ఢీకొట్టడంతో ఆరు మంది అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాల పాలై ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు మృతులంతా బాలనగర్ మండలంలోని మోతిఘనపూర్ గ్రామానికి చెందిన వారిగా తెలుస్తుంది ఈ సంఘటనలో చిన్న పిల్లల సైతం ప్రమాదానికి గురి కావడంతో హృదయ విదారక దృశ్యాలు చూసి స్థానికులు బోరున విలపిస్తున్నారు హైదరాబాదు నుండి జడ్చర్ల వైపు వెళ్తుండగా డీసీఎం ఆటోను మరియు బైకు ను అత్యంత వేగంగా ఢీకొట్టినట్టు స్థానికులు చెప్తున్నారు మృతదేహాలు మాత్రం రోడ్డుపై చల్లా చదురుగా పడిపోయిన దృశ్యాలను చూసి స్థానికులు కంటతడి పెడుతున్నారు. శుక్రవారం వారాంత సంత కాబట్టి భారీగా ట్రాఫిక్ జామ్

ప్రమాద స్థలంలో ప్రమాదానికి కారణమైన డీసిఎం నిప్పు పెట్టిన ఆందోళనకరులు పరిస్థితి ఉద్రికం

# నెహ్రూ కప్ లో సెమీస్ కు చేరిన ఇల్లందు, భద్రాచలం జట్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 05,** భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న తాళ్లూరి భారతి దేవి స్మారక నెహ్రూ కప్ అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ లో ఇల్లందు, భద్రాచలం జట్లు సెమీఫైనల్స్ కు చేరుకున్నాయి. శుక్రవారం జరిగిన మొదటి మ్యాచ్ లో ఇల్లెందు వై ఎం సి సి జట్టు, పి సి సి లెవెన్ పాల్వంచ జట్టుపై గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఇల్లెందు వైఎంసిసి జట్టు నిర్ణీత 18 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 162 పరుగులు సాధించారు. ఈ జట్టులోని కందుకూరి నేహిత్ 36 బంతుల్లో 53 పరుగులు, బన్నీ 21 బంతుల్లో 46 పరుగులు సాధించారు.163 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన పిసిసి లెవెన్ పాల్వంచ జట్టు 15.3 ఓవర్లలో 99 పరుగులకు అంతా అవుట్ అయ్యి ఓటమి పాలయ్యారు. నేహిత్ బౌలింగ్ లో కూడా అద్భుత ప్రతిభ చూపించి నాలుగు ఓవర్లలో 14 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీయడం జరిగింది.ఈ మ్యాచ్ లో మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సారపాక కు చెందిన ప్రముఖ విద్యావేత్త బి.ఎన్.ఆర్ అందజేశారు.

మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో ఆర్ సి సి పాల్వంచ, బెస్ట్ క్రికెట్ అకాడమీ,భద్రాచలం జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పాల్వంచ ఆర్ సి సి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేశారు. 127 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన బెస్ట్ క్రికెట్ అకాడమీ జట్టు తుది వరకు పోరాడి ఒక వికెట్ తేడాతో గెలుపొందింది. ఈ జట్టులోని తేజ 24 మంత్ లో 23 పరుగులు, అరుణ్ 18 బంతుల్లో 22 పరుగులు చేయడంతో బెస్ట్ క్రికెట్ అకాడమీ జట్టు సెమీఫైనల్ లో ప్రవేశించింది. ఈ మ్యాచ్ లో అద్భుత ప్రతిభ కనబరిచిన సాయినాథ్ పగిడిమర్రి కు ప్రముఖ ఐటీసీ బిపిఎల్ కాంట్రాక్టర్ సత్యనారాయణ మెన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీని బహుకరించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున,కన్వీనర్ ఎస్కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం,ఆర్గనైజింగ్ సెక్రటరీలు గుమ్ములూరి శ్రీనివాసరావు, బాలమురళీకృష్ణ, నెహ్రు కప్ గౌరవ సలహాదారులు ఎస్ కే అజీమ్,పామర్తి తిరుమలరావు,పూనెం ప్రదీప్ కుమార్,సీతారామరాజు,సుంకర శేషు,పాషా,చందు, లల్లు, గోపి, మీరా తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ స్వాగత తోరణం ప్రారంభోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 5 :( సి కె న్యూస్ )** కేశంపేట మండలం వేముల నర్వ గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ స్వాగత తోరణం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి,కొత్తూరు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి,జడ్పిటిసి విశాల శ్రవణ్,ఎంపీటీసీ సభ్యులు,గ్రామ సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి తోడ్పడతాయి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**చౌదర్ గూడ మండల్ పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో సర్పంచ్ భూపాల చారి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జడ్పీ వైస్ చైర్మన్ నవీన్ రెడ్డి**

**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 5 :( సి కె న్యూస్ )**

చౌదర్ గూడ మండలం పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,జడ్పీ వైస్ చైర్మన్ నవీన్ రెడ్డి పాల్గొనీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించడం వల్ల నైపుణ్యమైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన సౌకర్యాలు కల్పించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం ద్వారా గ్రామాల్లో యువత ప్రోత్సహించబడతారు అదేవిధంగా క్రీడల ద్వారా స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడతాయి అంతేకాకుండా క్రీడల ద్వారా మానసిక శరీరపరమైన దృఢత్వం ఏర్పడుతుంది తద్వారా చదువుల్లో కానీ ఏ రంగాల్లో పనిచేయడానికి అయినా ఉల్లాస ఉత్సాహం ఉంటుంది అని అన్నారు ఈ సందర్భంగా పెద్ద ఎల్కిచర్ల సర్పంచ్ భూపాలచారి మాట్లాడుతూ క్రీడలు మానసిక శరీరక ఆరోగ్యానికి తోడ్పడుతాయి మంచి స్నేహపూర్వకమైన సంబంధాలు మెరుగుపడతాయి ఆనాటి కాలంలో శరీరక క్రీడలు ఎక్కువగా ఆడేవారు తద్వారా మనుషులు దృఢంగా ఉండి తమ తమ పనులను యాక్టివ్ గా చేసుకునేవారు అని అన్నారు కానీ ఇప్పటి కాలంలో ఎవరిని చూసినా మొబైల్ లో మునిగిపోయి క్రీడలు కూడా మొబైల్ లోనే ఆడడం జరుగుతుందని అన్నారు తద్వారా మానసిక రుగ్మతలు చిన్న సమస్యలు వచ్చినా ఆ తట్టుకోలేని స్థితికి వెళ్లి ఆత్మహత్యలకు దారితీస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రావుల మంగమ్మ,సర్పంచ్ భూపాల చారి,మాజీ సర్పంచ్ గౌస్, కొందుర్గు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, జిల్లెడు చౌదరిగుడా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆఫీస్ జబ్బార్,జిల్లెడు సర్పంచ్ బాబురావు, ఘనపూర్ సర్పంచ్ శివ గుట్ట రాజు,ఆర్ చెన్నయ్య, ఆర్ యాదయ్య,బి రామచంద్రయ్య, ఆర్గనైజర్, %ాణ%గౌస్,





కనక అంజి, కనక శేఖర్, బోలా సత్యం, %జు%రవి, బోయ యాదయ్య, రావుల శ్రీకాంత్, రావుల శ్రీనివాస్ బియా శివ గ్రామస్తులు ఎర్ర రత్నయ్య ఎర్ర భీమయ్య సల్మాన్ కుమార్ నాగయ్య భీమ్ రాజ్ కే రామచంద్రయ్య

# 44.జాతీయ రహదారిపై మృతురాలి బంధువులు రాస్తారోకో





**( సి కె న్యూస్ )చేగుంట రిపోటర్ .కొండి .శ్రీనివాస్. జనవరి..05**

మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని రెడ్డిపల్లి జాతీయ రహదారిపై గురువారం భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు, నిన్న జరిగిన పెళ్లి బృందంపై కారుతో ఢీ కొట్టిన ఘటనలో మృతి చెందిన ఉప్పు రమ్య కుటుంబ సభ్యులు 44వ నెంబర్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు, నిన్న జరిగిన యాక్సిడెంట్లో నిందితుడు ఉప్పు నరేందర్, తమ సమీప కుటుంబ సభ్యులపై కారుతో విచక్షణ రహితంగా కారుతో దాడి చేసి పరారు కావడంతో ఆ గ్రహించిన, బంధువులు, కాలనీవాసులు, రోడెక్కి సుమారు,45 నిమిషాలు పాటు ఇరువైపులా బైఠాయించడంతో మూడు కిలోమీటర్ల మేరకు భారీ వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి, విషయం తెలుసుకున్న తూప్రాన్ డిఎస్పి యాదగిరి రెడ్డి, రామయంపేట్ సిఐ లక్ష్మణ్ బాబు, పలు పోలీస్ స్టేషన్ ఎస్ఐలు తమ సిబ్బందితో ఎలాంటి ఆందోళన జరగకుండా కుటుంబ సభ్యులతో మాట్లాడి రాస్తారోక్ ను విరహింప చేసినారు

# ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి




● 17 ,18 వార్డులలో దరఖాస్తుల స్వీకరణ

**చౌటుప్పల్, ( సి కె న్యూస్ )**చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 17,18,వార్డులో ప్రజా పాలన అభయహస్తం 06,గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్స్ గోపగాని లక్ష్మణ్ గౌడ్, కామశెట్టి శైలజ భాస్కర్ కలిసి శు క్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ఇచ్చి పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారథ్యంలో ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. 06,గ్యారంటీ దరఖాస్తుల స్వీకరణను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబం కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాలు అందరికీ చెందుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తె అభివృద్ధి జరుగుతుంది అని నమ్మి ప్రజలు అవకాశం ఇచ్చారు, ఇచ్చిన మాట ప్రకారం ప్రజల వద్దకు రావడం జరిగినది అన్నారు. మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఉచిత కరెంట్, 500రూ గ్యాస్, గృహలక్ష్మి లాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పేద కుటుంబం బాగుపడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, ఎస్ఐ ధనుంజయ, కౌన్సిలర్ గోపగాని లక్ష్మణ్ గౌడ్, కామిశెట్టి శైలజ భాస్కర్,నాయకులు పెద్దగొని రమేష్, వీరమల్ల సతయ్య, తడక అమర్,రహీమ్, చప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఆరిఫ్, వివిధ శాఖల అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

● ఎమ్మెల్యే మందుల సామెల్




**( సి కె న్యూస్ )**మద్దిరాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ సమావేశంలో పాల్గొని వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ తమ నివేదికను అడిగి తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు

మందుల సామెల్. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కన్నా సూరంభ, ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, ఎమ్మార్వో అమీన్ సింగ్ మరియు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలై దర్శనానికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు





**నర్సింహులపేట, ( సి కె న్యూస్ )**శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధానంలోకి వెళ్ళుటకు దీక్షలు చేపట్టిన అయ్యప్ప మాలదారులు శు క్రవారం అత్యంత వైభవంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని రామన్నగూడెంలో శ్రీ అభయ ఆంజనేయ ఆలయంలో "ఓం స్వామియే శరణమయ్యప్ప" అంటూ ఇరుముడిని తలపైన ఉంచుకొని యాత్రను ప్రారంభించారు. అయ్యప్ప మాల ధరించి 41 రోజులపాటు కఠిన దీక్షలు చేసి, 'స్వామియే శరణమయ్యప్ప' అంటూ శరణు ఘోష చేస్తూ భక్తి పరవశం నడుమ వైభవముగా ఇరుముడి కార్యక్రమాన్నికొనసాగించారు. ఇరుముడిలో భక్తులు, బంధువులు స్వాములకు పాదాభివందనం చేసి వారిచే ఆశీర్వాదం తీసుకొన్నారు. అనంతరం అయ్యప్ప మాలదారులు ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి ఐలా సాయికుమార్, ధనుంజయ్య గురు స్వామి, మేకరబోయిన నాగేశ్వర్ కత్తి స్వామి, కస్తూరి శ్రీకాంత్ కన్నె స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలి



**( సి కె న్యూస్ )-** మద్దిరాల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్త కృష్ణమూర్తి ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.వారు మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామల విద్యార్థులు ఇంటర్ డిగ్రీ చదవడం కొరకు ఇతర ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుంది ప్రవేట్ కళాశాలలో అధిక ఫీజులు వసూలు చేయడం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరం కావడం జరుగుతుంది. విద్యార్థుల భవిష్యత్తు కొరకు మద్దిరాల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నలమాస ఉపేందర్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు సుల్తాన్ నరేష్

మల్లారపు వెంకన్న, కాశయ్య కసనాబోయిన లింగమూర్తి దండెంపల్లి ఉమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు